
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 08-02-2026 పేజీలు : 16


## విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న పాలకులు

-సమరశీల ఉద్యమాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ 12 పేజీలో...

## 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలి.

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నశించాలి

- CITU రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి

15 పేజీలో...

# వికారాబాద్‌లో సిఎం బహిరంగ సభ

వికారాబాద్, ఫిబ్రవరి 8 (విజన్ ఆంధ్ర) : జిల్లా పరిగి మండలం నారాయణపూర్ లో " ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు.

వికారాబాద్ జిల్లా పరిగిలో " ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.

గత ప్రభుత్వం చేసిన అప్పులను.. తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం . రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లు మోదీ అధికారంలో ఉన్నా రాష్ట్రానికి చేసిందేం లేదు. మోదీని చూసి ఓట్లు వేయాలని బీజేపీ నాయకులు అంటున్నారు.

16 పేజీలో...



కట్టమైసమ్మ జాతర సందర్భంగా

## ట్రాఫిక్ ఆంక్షలు

15 పేజీలో...

## హుస్నాబాద్ మున్సిపల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

→ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుదాం

→తెలంగాణ ప్రజల పక్షపాతి కెసిఆర్ కు మరకలు అంటించే కుట్రలు సాగనివ్వం

→మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పనిచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

→మంత్రి పొన్నం ప్రభాకర్ మాయ మాటలు నమ్మకండి

→హుస్నాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే సమగ్రఅభివృద్ధి

→హుస్నాబాద్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు 5 పేజీలో...

యావత్ తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లో

## కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

→దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న దేశంలో మొదటి కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది

→టిఆర్ఎస్ చేసిన నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది

→వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

5 పేజీలో...

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

→ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కంది శ్రీనివాస రెడ్డి

→పలు వార్డులలో పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం

→రణదివే నగర్ లో భారీ ర్యాలీ

15 పేజీలో



# ప్రజా పాలనలోనే పట్టణాల అభివృద్ధి

## - షాద్ నగర్ పట్టణ అభివృద్ధి కోసం చేయి గుర్తుకు ఓటు వేయండి

## - కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

నందిగామ:ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రజా పాలనలోనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని,షాద్ నగర్ పట్టణ అభివృద్ధి కోసం చేతి గుర్తుకు ఓటు వేయాలని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్ నగర్ పట్టణంలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జానంపేట నాగమణి ముధిరాజ్ ను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, వార్డు సభ్యులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు.కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రూ.16426 వేల టేకు కలప స్వాధీనం



ఇచ్చోడ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : ఇచ్చోడ మండలం ఎల్లమ్మ గూడ అటవీ ప్రాంతంలో అక్రమంగా టేకు సైజులను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా ద్విచక్ర వాహనంపై టేకు కలప సైజులను తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు ద్విచక్ర వాహనం రూ. 16426 విలువ గల కలపను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న టేకు కలప సైజులను అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు మండల అటవీ శాఖ అధికారి నాగవత్ స్వామి, సెక్షన్ ఆఫీసర్ రాకేష్ తెలిపారు. స్మగ్లింగ్ కు పాల్పడిన వ్యక్తులపై గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని మండల శాఖ అధికారి నాగావత్ స్వామి తెలిపారు. బీట్ ఆఫీసర్ స్వాతి, గంగమని, బేస్ క్యాంప్ సిబ్బంది శంకర్, శివ అరవింద్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ వాదాన్ని చులకన చేసింది సీఎం రేవంత్ రెడ్డి



మల్యాల. ఫిబ్రవరి 07( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు వాదాన్ని చులకనగా మాట్లాడిన జనసేన చీఫ్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం విమర్శించారు. తెలంగాణ వాదాన్ని చులకన చేసి తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆత్మగౌరవం ఏమైందని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులపై హాకీ కర్రతో దాడి చేసిన మరో నాయకుడు దానం నాగేందర్ లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండడం కాంగ్రెస్ పార్టీ దౌర్భాగ్యం అని ఎద్దేవా చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం కొండగట్టుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన వ్యతిరేకంగా చూస్తామని అడ్డుకుంటామని ప్రకటించడం అవ్వపెట్టదు అడుక్కు తిననివ్వదు అనేదానికి మంత్రి పొన్నం వ్యాఖ్యలు నిదర్శమని అన్నారు

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ డీగ్రీ కళాశాల, కొడంగల్ లో చేరండి



కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల 2008 సంవత్సరంలో ప్రారంభించబడి అంచెలంచెలుగా ఎదుగుతూ న్యాక్ గుర్తింపు మరియు ఐ. ఎస్. ఓ ధ్రువీకరణ కలిగి గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్యా అవసరాల్ని తీరుస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతోందని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేగాకుండా న్యాక్ గ్రేడింగ్, విద్యార్థుల ఫలితాలు, పి.జి ప్రవేశాలు, ఉద్యోగ సన్నద్ధత, వివిధ ఉద్యోగాల్లో విద్యార్థుల చేరిక, జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల భాగస్వామ్యం వంటి అంశాల్లో వికారాబాద్ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. విద్య యొక్క పరమార్థం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని, విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడి వెలుగులోకి తీసుకు రావడమే విద్య యొక్క లక్ష్యంగా ఉండాలన్నారు. తమ కళాశాల యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యం ఇదేనన్నారు. అధునాతన డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, పి. హెచ్. డి, నెట్, స్లెట్, సెట్ వంటి అర్హతలు గల మరియు అనుభవజ్ఞులైన భోధన సిబ్బంది, జిజ్ఞాస, క్షేత్ర పర్యటనల వంటి సహపాఠ్య కార్యక్రమాలు, ఎన్. ఎస్. ఎస్, క్రీడలు వంటి పాఠ్య ప్రణాళికేతర కార్యక్రమాలు,బస్ పాస్, స్కాలర్ షిప్ వంటి సదుపాయాలు, గోల్డ్ మెడల్స్ మరియు క్యాష్ అవార్డ్స్ వంటి ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ప్లేసెమెంట్ డ్రైవ్స్, తమ కళాశాల ప్రత్యేకతలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి దోస్త్ ద్వారా తమ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చు అన్నారు. బి. ఎ, బి. కామ్ కంప్యూటర్స్, బి. ఎస్సీ లైఫ్ సైన్సెస్, బి. ఎస్సీ ఫిజికల్ సైన్సెస్ మరియు బి. ఎస్సీ హెల్త్ కేర్ కోర్సుల్ని 2026-27 విద్యా సంవత్సరంలోఅందిస్తున్నామన్నారు. తమ కళాశాల కోడ్ 3016 అని, దోస్త్ దరఖాస్తులో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రవేశం పొందవచ్చునన్నారు. ఇతర వివరాలను కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డా. వి. శ్రీధర్ కుమార్ ను 80083 91979 నంబరు ద్వారా సంప్రదించి తెలుసు కోవచ్చు అన్నారు.

# గ్రామ భద్రత, రక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరం..



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 07,విజన్ ఆంధ్ర: గ్రామ భద్రత, ప్రజల రక్షణార్థం గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకమని తొగుట సీఐ లతీఫ్, ఎస్సై శ్రీనివాస్ అన్నారు. శనివారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో వారు గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేరాలు అరికట్టడంలో పోలీసులకు ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు. గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు తమ సహకారం అందించాలన్నారు. గ్రామ సర్పంచ్ మూడు, ఎల్లు రాంరెడ్డి ఒక సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు. గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు కెమెరాల ఏర్పాటు కోసం లక్ష ఐదు వేల రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. గ్రామ సర్పంచ్, సెక్రటరీ, పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

# మద్దులపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



మహాదేవపూర్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం ద్వారా విద్యాపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుచరిత,శ్రీ కల, హెచ్ఈవో నాగరాజు, ఏఎన్ఎం విజయ,ఆశ వర్కర్ స్వరూప, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

# శ్రీనివాసును ఘనంగా సన్మానించిన ఎస్సీ-ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్

ములుగు। 7 ఫిబ్రవరి 2026। విజన్ ఆంధ్రా : తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై జర్నలిజం రంగంలో ములుగు మండలానికి విశిష్ట గుర్తింపు తీసుకొచ్చిన తూర్పింటి శ్రీనివాస్‌ను ఎస్సీ--ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కే. సత్యం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కే. సత్యం మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల నుంచి ఎదిగి నిరంతర కృషి, నిబద్ధతతో జర్నలిజం రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవడం ప్రశంసనీయమని అన్నారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా జర్నలిస్టు సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.

శ్రీనివాస్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, నిజాయితీతో కూడిన జర్నలిజం ద్వారా ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టు సమాజానికి, అణగారిన వర్గాలకు, ప్రజాసేవ రంగానికి మరింత విస్తృతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, ఎస్సీ--ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు తాడెం యాదగిరి తదితర ప్రముఖులు పాల్గొని శ్రీనివాస్‌ను అభినందించారు.

## బీఆర్ఎస్‌కు భారీ షాక్: కొదాడలో కాంగ్రెస్‌లోకి 100 మంది చేరికలు

### ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ వీడిన మల్లు బిక్షమా రెడ్డి కుటుంబం

కోదాడ, ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్‌కు భారీ షాక్ ఇచ్చి కాంగ్రెస్‌లోకి 100 మంది కార్యకర్తలు శుక్రవారం మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కొదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం 5వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మల్లు బిక్షమా రెడ్డి, ఆయన తమ్ముడు మల్లు వెంకట్ రెడ్డితో పాటు 10 కుటుంబాలు, వ్యాపార కస్టమర్లు కలిపి సుమారు 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కొదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాప్రయోజన విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.మల్లు బిక్షమా రెడ్డి సీనియర్ రాజకీయ నాయకుడిగా మాత్రమే.

## వడ్డాడిలోని..శ్రీ స్వయంభు లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ....

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని వడ్డాడి లోని..శ్రీ స్వయంభు లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో .. ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ , సభ్యులు , పలు గ్రామాల నుండి వచ్చిన భజన బృంద సభ్యులు... ఈ మహా అన్నదాన కార్యక్రమం దాతలు మహారాష్ట్రలోని అటెల్లి గ్రామానికి చెందిన బింగి గజానంద్, తలమడుగు మండలంలోని కోడద్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు... అన్నదాన దాతలు బింగి గజానంద్ దంపతులను, కోడద్ గ్రామ సర్పంచ్ లస్మారెడ్డి దంపతులను ఆలయ, భజన కమిటీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ..... ప్రతి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు అని... ఈ ఆలయానికి ఎంతో ప్రశస్తి కలదని ఇక్కడ భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే స్వామి వారు స్వయంభుగా వెలిసినారని... సుదూర ప్రాంతాల నుండి ప్రతి శనివారం భక్తులు రావడం జరుగుతుందని పెద్ద ఎత్తున మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాలకొండ శ్రీకాంత్, సభ్యులు పోతన్న, అశోక సత్యనారాయణ, నాందేవ్, మరియు గ్రామ భజన బృంద సభ్యులు, హస్నాపూర్ గ్రామ భజన మండలి సభ్యులు, కోడద్ గ్రామం భజన మండలి సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపల్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ సింహగర్జన

### గజ్వేల్ కాంగ్రెస్ విజయానికి మున్సిపల్ ప్రచారంలో ముందుండి నడిపిస్తున్న నాయకుడు -- మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్

### రైతులకు భూములు ఇచ్చిన చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్




ములుగు, ఫిబ్రవరి 2026 విజన్ ఆంధ్ర: మున్సిపల్ ఎన్నికల బరిలో గజ్వేల్ గడ్డపై ఈసారి ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్ ధీమాగా ప్రకటించారు. ప్రజలు ఈ ఎన్నికల్లో హామీలకు కాదు, అమలు చేసిన పాలనకే తీర్పు ఇవ్వబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజల జీవితాల్లో కనిపించే మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, మధ్యతరగతి వర్గాలే ఈ పాలనకు అసలైన బలం అన్నారు. రైతులకు భూములు ఇచ్చిన పార్టీ – కాంగ్రెస్ భూమి లేని రైతులకు భూములు ఇచ్చి సాగుకు హక్కు కల్పించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని కూతాడి శ్రీనివాస్ గుర్తు చేశారు. భూ సంస్కరణల ద్వారా రైతును భూమి యజమానిగా నిలబెట్టిన పార్టీ కాంగ్రెస్ అని, అదే సామాజిక న్యాయానికి పునాదిగా మారిందన్నారు.
రైతు–పేద–మహిళల జీవితాల్లో వెలుగు నింపిన సంక్షేమ పథకాలు రైతులకు భూముల కేటాయింపు – సాగుకు హక్కు, గౌరవానికి పునాది రైతు భరోసా –సాగు మొదటినుంచే రైతుకు ధైర్యం వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ –పంటకు గిట్టుబాటు ధర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం –ఆడబిడ్డల స్వేచ్ఛకు బలం, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ – పేదల ప్రాణాలకు భరోసా, గృహ జ్యోతి ఉచిత విద్యుత్ – ఇంటి ఖర్చులకు ఊరట, రూ.500కే గ్యాస్ సిలెండర్ – మహిళల బడ్జెట్‌పై భారం తగ్గింపు, ఇందిరమ్మ ఇండ్లు (రూ.5 లక్షల సహాయం) – పేదల సొంతింటి కల సాకారం సన్న బియ్యం పంపిణీ – పేదల పళ్లెంలో నాణ్యత, కొత్త రేషన్ కార్డులు – అర్హుల చేతికి నేరుగా సంక్షేమం – భూమి ఇచ్చింది కాంగ్రెస్... భరోసా ఇస్తోంది కాంగ్రెస్”
– 11వ వార్డులో ప్రతిపక్ష ప్రచారానికి ప్రజలే బ్రేక్ వేశారని, “అప్పుడు కనిపించలేదు... ఇప్పుడు ఎందుకు?” అంటూ ప్రజలు నిలదీయడమే ఇందుకు నిదర్శనమని కూతాడి శ్రీనివాస్ అన్నారు. ఇది గజ్వేల్‌లో కాంగ్రెస్‌పై పెరుగుతున్న ప్రజాభిమానానికి స్పష్టమైన సంకేతమని పేర్కొన్నారు.

# అజ్జమర్రిలో 30 నూతన గ్యాస్ కనెక్షన్లు

చిలిపిచేడ్ ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో బిజెపి 2వ వార్డు మెంబర్ మొగులమ్మ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద నూతనంగా 30 గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలిపిచేడ్ మండల బిజెపి అధ్యక్షుడు మల్కనీ నగేష్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు అదేవిధంగా గతంలో కూడా అజ్జమర్రి గ్రామానికి దాదాపు 190 మందికి ఈ ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు రావడం జరిగిందని ఇంకా అర్హులైన వారందరికీ అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశం, బిజెపి గ్రామ



అధ్యక్షుడు అశోక్, దశరథ్, బాబు, శ్రీను, శంకర్ గౌడ్, బీరప్ప, బద్రి గౌడ్, హరికృష్ణ, రాజు, అనిల్, యాదయ్య, బీరప్ప, సోమశేఖర్, కృష్ణ,లబ్ధిదారులు గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య తండాలో విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే కార్యక్రమం నిర్వహణ

దేవరకొండ: విజన్ ఆంధ్ర న్యూస్: దేవరకొండ మండలం సూర్య తండా గ్రామపంచాయతిలో శనివారం విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే(ఎంచీఎన)ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యం.ఎల్.హెచ్. పి సోనియా మాట్లాడుతూ..... గర్భధారణ సమయంలో తల్లి మరియు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి, వైద్యుల పర్యవేక్షణలో తీసుకునే సంరక్షణ, పోషకాహార సలహాలు, రోగనిరోధక శక్తి, కుటుంబ నియంత్రణ, పోషణ మరియు వాటి ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.తదనంతరం పిల్లలకు టీకాలు వేసి, వయోవృద్ధులకు బి.పి,షుగర్ టెస్ట్ లు నిర్వహించి మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.పద్మ, యం.ఎల్.హెచ్.పి సోనియా, ఏ.యన్.యం పార్వతి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ పట్టణంలో 03 వార్డు గుడిసె సంతోష్,

### ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) వేములవాడ పట్టణంలోని గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నాం.. ప్రజల నుండి వస్తున్న స్పందన అమోఘం.ప్రజలు మీకే మా మద్దతు అంటున్నారు..
గతంలో ఎవరు మాకు సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డు ఇవ్వలేదు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించలేదు మీరు ఇచ్చారు అని మద్దతు ఇస్తున్నారు..
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో చేసిన పనులు చెప్తున్నాం.పట్టణంలో 28 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం..
వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయం అని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి.కేటీఆర్ నిన్న వేములవాడకు వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించావు..
కనీసం వేములవాడ గడ్డపై కారులో నుండి దిగలేకపోయావు..
కనీసం ఎవరి చేయి కూడా పరచద ఇవ్వలేకపోయావు..



మా వేములవాడ ప్రజల ఓట్లు కావాలి కానీ వారి చేతి కరచలనం మాత్రం వద్ద కేటీఆర్ నీకు..
మీరు బ్రిడ్జి నిర్మాణ భూసేకరణకు నిధులు ఇవ్వకుంటే 12 కోట్ల నిధులు ఇచ్చి మేము బ్రిడ్జి పనులు చేస్తున్నాం.
వేములవాడ అంటే కేటీఆర్ నీకెందుకు అంత చులకన..నువ్వు వేములవాడలో మీటింగ్ పెట్టిన ప్రతి చోట అభివృద్ధి చేసిన పనులు ఉన్నాయి.మేము వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాం..మీ అయ్యా రాజన్న కు 100 కోట్లు ఇస్తానని మోసం చేశారు.మొదట దానికి నువ్వు మా వేములవాడ ప్రజలకు క్షమాపణ చెప్పు.
వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం.రాష్ట్రంలో మెజారిటీ స్థాయిలో మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకుంటాం.

## మహిళ సంఘ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ పార్వతి వెంకటేష్ గౌడ్



దేవరకొండ: 07 ఫిబ్రవరి 2026: విజన్ ఆంధ్ర న్యూస్: దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామ పంచాయతీలో వివో మహిళా సంఘం భవనానికి గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ ఎరుకలు పార్వతి వెంకటేష్ గౌడ్ భూమి పూజ చేశారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాను సారం గ్రామంలో వివో మహిళా సంఘం భవన పనులు మొదలు పెట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్,మహిళా సంఘం లీడర్లు, సంఘం సభ్యులు,మహిళలు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి గ్రామంలో మహిళ సంఘం భవనానికి భూమి పూజ



వేములవాడ అర్బన్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర ): వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనానికి భూమి పూజ నిర్వహించారు. వేములవాడ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఆరేపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనం మంజూరు చేసినందుకు వారికి ఆరేపల్లి గ్రామ ప్రజల తరఫున మహిళా సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏఈ, సర్పంచ్ ఇటిక్యాల రాజు మరియు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోడ పోస్టర్‌లను చించడం దుశ్చర్య

మందమర్రి,ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర) గోడ పోస్టర్ లను చించడం దుశ్చర్యని చెన్నూరు నియోజకవర్గ నాయకులు రాజా రమేష్ అన్నారు.మండల పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ 13 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పు రాజశేఖర్, నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో వార్డులో గోడలకు గొడ పోస్టర్లను ఏర్పాటు చేశారు.ఆ వార్డు కాంగ్రెస్ వాదులు చించి వేశారు.ఈ ఘటనపై శనివారం రాజా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాదుల రౌడీ రాజ్యమైందని, ఇలాంటి హేమమయిన చర్యలు వీరికే దక్కుతుందని మండిపడ్డారు.మంత్రి వివేక్ వెంకటస్వామి ఉన్న నియోజకవర్గంలో ఇంత దిగజారిన రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ గుండాలను ప్రోత్సహిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ పాలన విధానాలు ఇవేనా అని ప్రశ్నించారు. క్యాతనపల్లి అభివృద్ధి చేయాలని ఉంటే 6 గ్యారెంటీల మీద దృష్టి పెట్టాలని ఇలాంటి దుశ్చర్య బెదిరింపులకు పాల్పడవద్దని మండిపడ్డారు.





# చిన్న వయసులోనే భద్రతపై అవగాహన అవసరం

### శశిపాల్ రెడ్డి

### - సంస్కృతి స్కూల్లో 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై విద్యార్థులకు షీ టీమ్ అవగాహన



చేవెళ్ల,ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : పిల్లల భద్రతపై అవగాహన చిన్న వయస్సులోనే కల్పిస్తేనే వారు ధైర్యంగా తమను తాము రక్షించుకోగలుగుతారని సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్లలోని సంస్కృతి స్కూల్ లో శనివారం 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' అంశంపై చేవెళ్ల షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లలు సురక్షితమైన, అసురక్షితమైన పరిస్థితులను గుర్తించి అవసరమైన వేళల్లో సరైన నిర్ణయం తీసుకునే అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు విద్యార్థులకు రోజువారీ జీవితంలో ఎదురయ్యే పరిస్థితులపై స్పష్టత ఇచ్చారు. అనుమానాస్పద సందర్భాల్లో భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ బి. శ్యాంసుందర్ సూచనల మేరకు పోలీస్ కానిస్టేబుల్స్ మల్లేశ్, పోలీస్ కానిస్టేబుల్ వైద్యానందన్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ కె. జ్యోతి వ్యక్తిగత భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

### -- పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ కమిటీ చైర్మన్

### -- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



యాదాద్రి మార్చి 04 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి 25వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది పండితుల ఆశీర్వచనాలు సన్నాయి వాయిద్యాల నడుమ అర్చక బృందం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కళ్యాణోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి సమర్పించారు విగ్రహాల దాత సామ బాల్ రెడ్డి కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది అనంతరం కొడితాల అలివేలు అశోక్ గుప్తా దంపతులు కొణితల శ్రీకాంత్ నిమిషా దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర నిర్వహించారు గ్రామ యువకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి విగ్రహ దాత సామ బాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సామ నర్సిరెడ్డి ధర్మకర్తలు వాకిటి గంగిరెడ్డి వాకిటి శ్రీనివాస్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి గుంటోజు యాదాచారి సామ నవీన్ రెడ్డి పిన్నింటి ధర్మారెడ్డి మాద సోమయ్య గౌడ్ ఆవుల అనిల్ యాదవ్ మీసాల కృష్ణ నాయకులు పులిపల్పుల రాములు గౌడ్ నరసింహ గ్రామ ప్రజలు యువకులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# వార్డుల్లో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం



చేవెళ్ల,ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. చేవెళ్ల మున్సిపల్‌లోని 1వ వార్డు నుంచి 11వ వార్డుల వరకు బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహించారు. శనివారం ఇబ్రహీంపల్లి, ఊరెళ్ల, మల్కాపూర్, పల్గుట్ట, కందవాడ, మల్లారెడ్డిగూడ, నారాయణ్‌దాస్ గూడ, పామెన, దామరగిద్ద, రామన్నగూడ వార్డుల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు గత పదేండ్లల్లో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇంటింటికీ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామన్నగూడలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్ అభ్యర్థి పెద్దొళ్ల గోపాల్ తరపున ప్రచారం చేశారు. దామరగిద్ద వార్డులో అభ్యర్థి బేగరి అనీల్‌కుమార్ తరపున డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లొళ్ల కృష్ణారెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, కమ్మెట మాజీ సర్పంచ్ హన్మంత్ ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థులు బస్తేపురం మాధురిశ్రీశైలం, బేగరి అనిల్ కుమార్, మహ్మద్ జాహెద్, దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు, శేరి పావని శివారెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, కావలి లక్ష్మీరవీందర్ యాదవ్, కుర్వ మంగమ్మ మల్లేష్, చాకలి గూడెం పాండు, పెద్దొళ్ల గోపాల్ పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపు

### -చిలిపిచేడ్ మండలంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి



చిలిపిచేడ్ ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుముల శేషసాయి రెడ్డి శనివారం నాడు పర్యటించారు. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన సప్దర్ మియా పటేల్ మరణించిన వార్త తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మియా పటేల్ కుమారుడైన ఇర్ఫాన్ పటేల్‌కు మనోధైర్యం చెప్పడం జరిగింది. అదే విధంగా చిలిపిచెడ్ గ్రామ పంచాయతీ పరిధిలో సేంద్రియ సాగు పద్దతి లో వ్యవసాయం చేస్తూ నాటుకోళ్ళు పెంచుతున్న న్యాత శ్రీనివాస్ కి చెందిన 40నాటుకోళ్ళు ఇటీవల చనిపోయిన వార్త తెలుసుకుని శ్రీనివాస్ ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ సర్పంచ్ పట్లోల్ల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు, సియస్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం



హుస్నాబాద్, విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 7 : హుస్నాబాద్ పట్టణ ప్రజల సహకారంతో మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని 3,4,5,16 వార్డుల్లో స్థానిక అభ్యర్థులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి ప్రజలకు సాగు, తాగునీళ్ల ఇచ్చి పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా అభివృద్ధిని పరుగులెత్తించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ కు మరకలు అంటించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తోపాటు ఇతర నాయకులపై కమిషన్లు, కేసులు నోటీసులు అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కమిషన్లు, విచారణలు ఇప్పటివరకు ఏమి తేల్చాయో చెప్పాలన్నారు. హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తన అవసరానికి తగ్గట్లు ప్రవర్తిస్తాడని అన్నారు. ఓట్లకు ముందు అందరిని దగ్గరికి తీసుకొని పైపై ప్రేమను నటిస్తూ ఓట్లు అయిపోయాక ఇటువైపు చూడకుండా హైదరాబాదులోనే మకాం వేస్తాడు అన్నారు. ఉచిత బస్సు, రేషన్ కార్డులు ఇచ్చి అన్నీ చేశామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, స్కూటీలు, ఆసరా పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ దేనని విమర్శించారు. హుస్నాబాద్ లో ఓడిపోతామనే భయంతోనే మంత్రి పొన్నం బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ గా చేసిన వారిని పార్టీలోకి తీసుకొని బీఆర్ఎస్ అభ్యర్థులను భయపెడుతూ ప్రలోభాలకు గురి చేసే కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయంతోనే హుస్నాబాద్ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలు మాయ మాటలు, గారడీ చేష్టలను నమ్మి మోసపోవద్దని కోరారు.

పట్టణంలోని 20 వార్డుల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# విద్యార్థులకు రూ. 2.2 కోట్ల బహుమతులు



కొడిపల్లి ఫిబ్రవరి7 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూ. 2.2 కోట్ల విలువైన నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు శ్రీరామ్ మెదక్ బ్రాంచ్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. శనివారం కొడిపల్లి మండలంలోని కన్నారం, సలాబత్పూర్, వెలమ కన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో నగదు ప్రోత్సాహకాల పోస్టర్ను ఆవిష్కరించారు. మేనేజర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మండల స్థాయిలో అధిక మార్కులు సాధించిన వారికి రూ. 10వేలు, తాలూకా స్థాయిలో రూ. లక్ష, జిల్లాస్థాయిలో రూ. 2 లక్షలు, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది ప్రసాద్, కృష్ణ, భూపాల్ రెడ్డి, సల్మాన్, తదితరులున్నారు.

# యావత్ తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న దేశంలో మొదటి కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది
- టిఆర్ఎస్ చేసిన నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తొకలిసి శనివారం రోజున కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, మీరు గత రెండు సంవత్సరాలుగా ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసాధ్యమైన అంశాలు అనేక సమస్యలకు వీరోచితంగా గుండె ధైర్యంతో పరిష్కారం చేశారన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న దేశంలో మొదటి కుల గణన చేసిన ఏకైక ప్రభుత్వమని, రాహుల్ గాంధీ కలలకు అనుగుణంగా బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని కుల గణన చేయడం జరిగిందన్నారు. సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మాదిగ ఉప కులాల వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 9800 కోట్లు ఖర్చు చేసిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ధనికులతో సమానంగా పేదలు సైతం తినాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, నీళ్ళ నిధులు నియామకాలు కోసం తెలంగాణ ఉద్యమం జరిగింది.. రెండు సంవత్సరాల్లో 75 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ధాన్యం పండించడంలో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉందని, పంజాబ్ ను అధిగమించి పంటల మొదటి స్థానంలో ఉంది.. ప్రతి గింజా ప్రభుత్వం కొంటుదన్నారు.

# బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

–32వ వార్డు బీజేపీ అభ్యర్థి దుబ్బ మానస – శ్రవణ్



ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని 32వ వార్డు బీజేపీ బలపర్చిన అభ్యర్థి దుబ్బ మానస శ్రవణ్ అన్నారు. బీజేపీ నాయకులు భోగ శ్రావణి మరియు కొండ లక్ష్మణ్ తో కలిసి శనివారం ఇంటింటా ప్రచారం తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా దుబ్బ మానస శ్రవణ్ మాట్లాడుతూ వార్డులోని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని వార్డు సంక్షేమమే తమ లక్ష్యం అని కోరారు. తను విద్యావంతురాలని అన్ని రంగంలో తమకు అవగాహన ఉందన్నారు. రోడ్లు డ్రైనేజీ పారిశుధ్యం వీధి దీపాలు సిసి రోడ్లు త్రాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాని పునరుద్ఘాటించారు. తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రతిభూనారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యమని అభిప్రాయ వ్యక్తం చేశారు. మహిళలు యువత పెద్ద సంఖ్యలో మద్దత్తు తెలిపారు.

# బస్తేపూర్ మాధురి శ్రీశైలం



చేవెళ్ళ,ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 3వ వార్డు సమగ్ర అభివృద్ధి జరగాలంటే మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేయాలి అని చేవెళ్ల మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బస్తేపూర్ మాధురి శ్రీశైలం అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా వార్డులో విస్తృతంగా పర్యటించిన ఆమె, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ

**- కారు గుర్తు గెలుపే లక్ష్యంగా 3వ వార్డులో విస్తృత ప్రచారం**

సందర్భంగా మాధురి శ్రీశైలం మాట్లాడుతూ… ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే తన ప్రచార లక్ష్యమని తెలిపారు. వార్డులో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, పరిశుభ్రత నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తానని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టే విధంగా కార్యాచరణ రూపొందిస్తానని స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మహిళలు, వృద్ధుల సమస్యలు సమస్యలు పరిష్కరించేందుకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని, సమస్య వచ్చిన వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజల మద్దతుతోనే వార్డును అభివృద్ధి బాటలో నడిపించడం సాధ్యమవుతుందని పేర్కొంటూ, మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

కాంగ్రెస్ ప్రజా పాలనలో

# యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్న రైతులు

**చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఉద్రిక్తత**

**సహకార సంఘానికి తాళం వేసిన రైతులు....**

**పురుగుల మందు డబ్బా తో రైతుల ధర్నా**



చిలుకూరు, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను రద్దు చేయాలని చిలుకూరు మండల కేంద్రంలో ఉన్న సొసైటీకి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, పెద్ద సెల్ (టచ్ సెల్ ) ఉన్న రైతులే యాప్ ద్వారా యూరియా ఆన్లైన్ చేసుకుంటున్నారని కీ ప్యాడ్ సెల్ ఫోన్లు ఉన్న రైతుల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు,వెంటనే ఆన్లైన్ యాప్ రద్దుచేయాలని రైతులు డిమాండ్ చేశారు,యాప్ రద్దు చేయకపోతే యూరియా అందక రైతులకు గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# బుద్దాగూడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ స్వాతి జగన్నాథ్



గాదిగూడ, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని కొలమా గ్రామపంచాయతీ పరిధిలో బుద్దగూడ గ్రామంలో శనివారం కొలమా సర్పంచ్ స్వాతి జగనాథ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టోర్నమెంట్‌లో ఆసక్తి గల క్రీడాకారుల పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది ఒక మంచి అవకాశామని అన్నారు.క్రీడల ద్వారా ఐక్యత, క్రమశిక్షణ,ఆరోగ్యం పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యం.

అన్ని గ్రామాల జట్లు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయాన్ని సాధించాలని కోరారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు,ట్రోఫీలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ యూత్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శక్తి భవన్‌కు భూమి పూజ



మెదక్, ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో మహిళా శక్తి భవన్ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ జానమొల్ల స్రవంతి రాందాస్ గౌడ్ భూమిపూజ చేశారు. సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఎమ్జీఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 10 లక్షలు మంజూరు అయిందని భవన నిర్మాణం పూర్తయితే ప్రతి నెల గ్రామం లో వున్న ఎస్హెచ్జీ గ్రూపుభ్యులకు మహిళాసంఘాల సభ్యుల లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెలుగు గ్రామైఖ్య సంఘము అధ్యక్షురాలు కోడిపిగంటి మమత,ఎర్రోళ్ల లక్ష్మి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సికింద్రాపురం పోచయ్య, ఉప సర్పంచ్ బండల్ల లింగమయ్య, వార్డ్ సభ్యులు,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వివఎ మంగమ్మ, ఎస్హెచ్జీ గ్రూప్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు కావలసినంత యూరియా నిల్వ ఉంది

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి..



చిలుకూరు ఫిబ్రవరి07 ( విజన్ ఆంధ్ర ): జిల్లాలో రైతులకు కావలసినంత యూరియా నిల్వ ఉందని వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు, శనివారంచిలుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సందర్శించి యూరియా సరఫరాను మరియు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను గురించి రైతులతో మాట్లాడి సమస్యలను గురించి చర్చించారు. యూరియా కొరత అనేది లేదని జిల్లాలో కావలసినంత యూరియా అందుబాటులో ఉందని అవసరాన్ని బట్టి ప్రతి మండలానికి యూరియా పంపించడం జరుగుతుందని తెలిపారు

,రైతులు ఆందోళన చెందకుండా అవసరమైనప్పుడు మాత్రమే యూరియా ని బుక్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, రైతులందరూ మండల పరిధిలోని ఎక్కడైనా యూరియాను ఆన్లైన్లో యాప్ ద్వారా బుక్ చేసుకుని 24 గంటల్లో తీసుకోవాల్సిందిగా రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రశాంతి కుమారి, వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్రశేఖర్, శిరీష, సీఈవో లక్ష్మీనారాయణ. మాజీ చైర్మన్ అల్సకారు జనార్దన్, రైతులు అల్స కాని వెంకటయ్య, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ సమావేశం...!



మహాదేవపూర్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ శనివారం రోజున రావల్లికోట గ్రామపంచాయతీ యందు సర్పంచ్ శ్రీ కల్ల గట్టయ్య అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, విద్యుత్ స్తంభాలు లేని చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాలు అమర్చాలని, మరియు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాపల్లికోట ఊర చెరువును కాళేశ్వరం జలాలతో నింపాలని, మహిళా సంఘ భవనము నిర్మాణం కొరకు స్థలం గురించి గ్రామసభ లో తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మహేష్, కార్యదర్శి ప్రసాద్ వార్డ్ సభ్యులు రాజబాబు, దేవక్క, శ్రీశైలం, బాలకృష్ణ, రాజు, గ్రామ స్థాయి అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# భాజపా పాలనలోనే స్థిరమైన అభివృద్ధి

## - 12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## - ఇంటింటా ప్రచారంతో ప్రజల్లోకి వెళ్లిన

## భాజపా కౌన్సిలర్ అభ్యర్థి మనిషా అనంత్ రెడ్డి



చేవెళ్ల,ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో శనివారం భారతీయ జనతా పార్టీ తరఫున విస్తృత ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా భాజపా కౌన్సిలర్ అభ్యర్థి మనిషా అనంత్ రెడ్డి నాయకత్వంలో ఇంటింటి సందర్శన చేపట్టి, స్థానిక ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ఓటర్ల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ.. కమలం గుర్తుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా మనిషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సమగ్ర అభివృద్ధి బాటలో పయనిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. రైతుల ఆర్థిక భద్రతకు పీఎం కిసాన్ పథకం భరోసాగా నిలుస్తోందని, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. 12వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గల్లీ గల్లీగా తిరిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి సరఫరా లోపాలు, డ్రైనేజీ సమస్యలు, రహదారుల దుస్థితి, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య లోపాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అభివృద్ధితో పాటు పరిశుభ్రత, సౌందర్యం కూడా సమానంగా ఉండేలా వార్డును తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజాసేవే తమ రాజకీయ దిశ అని, అధికారంలోకి వచ్చిన వెంటనే మాటలకే పరిమితం కాకుండా పనులతో నమ్మకం నిలబెడతామని మనిషా అనంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సహకారంతో విజయం సాధించి 12వ వార్డును మున్సిపాలిటీలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని మద్దతు తెలిపారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం



వేములవాడ రూరల్, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద 50-55 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి చనిపోయి వున్నాడు. ఇట్టి వ్యక్తి గత 3 రోజుల నుండి మర్రిపల్లి బస్టాండ్ వద్ద వుంటూ చెత్త కాగితాలు ఎరుకుంటూ, మేడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం సరిగా లేకుండా ఉంటున్నాడు ఈ రోజు ఉదయం 11:30 గంటల సమయం లో బస్టాండ్ ముందు మూర్ఛ వచ్చి పడి వెంటనే చనిపోయాడు అని స్థానికులు తెలిపారు. ఈ వ్యక్తి శవం వేములవాడ ఏరియా ఆసుపత్రి నందు భద్రపరచటం జరిగింది మీరు లేదా మీ పరిచయ వ్యక్తులు గుర్తిస్తే వేములవాడ రూరల్ పోలీస్ వారికి సమాచారం అందించగలరు. ఐ8712656417.

# గ్రామీణ యువత క్రీడా ప్రతిభకు వేదిక -- సీఎం కప్ 2026 -ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ :- గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర స్థాయి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "సీఎం కప్ -- 2026" క్రీడా పోటీలకు శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామీణ యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. సీఎం కప్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలకు ఎదగడానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, క్రీడా శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వృత్తి శిక్షణా కోర్సుల తరగతులను పరిశీలించిన డీజిఎం - ఎస్ అనిల్ కుమార్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిఐటియు , ఏఐటీయూసీ , ఐ ఎన్ టి యు సి తో పాటు సామాజిక సంఘం కెవిపిఎస్ ప్రతినిధులు పాల్గొని సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, సీఐటీయూ సీనియర్ నాయకులు బి. వెంకట రామయ్య, ఐఎన్‌టీయూసీ బాచుపల్లి మండల నాయకులు సన్నీ, సీఐటీయూ బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలపీరు మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం--2025, విబిజి--రామ్ జీ స్కీమ్, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలంటూ





కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో బాచుపల్లి మండలంలోని కార్మికవర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కార్మికులు ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 2019--2020 సంవత్సరాల్లో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. కార్మిక వర్గ పోరాటాల ఫలితంగా ఇంతకాలం వాటి అమలును అడ్డుకోగలిగినప్పటికీ, ఇప్పుడు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం 2025 నవంబర్ 21న లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం తీవ్ర ఆందోళనకరమని అన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి విబిజి--రామ్ జీ స్కీమ్‌ను ప్రవేశపెట్టి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపారని, విద్యుత్, విత్తన, బీమా రంగాల్లో తీసుకొచ్చిన సవరణలు శ్రామిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్ల అమలుతో సంఘటిత, అసంఘటిత రంగాల్లోని సుమారు 40 కోట్ల మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర నష్టానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాలు కార్మికుల సంఘటితమయ్యే హక్కు, సమ్మె చేసే హక్కులను హరించాయని, హైర్ అండ్ ఫైర్ విధానాన్ని ప్రోత్సహించి శాశ్వత ఉద్యోగాలకు మంగళం పాడుతున్నాయని విమర్శించారు. కోర్ యాక్టివిటీల్లో కూడా కాంట్రాక్ట్ విధానాన్ని చట్టబద్ధం చేయడం ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు చేకూరుస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలో సీఐటీయూ సీనియర్ నాయకులు నాగభూషణ్, బాచుపల్లి మండల మున్సిపల్ యూనియన్ కార్యదర్శి పెంటయ్య, మండల నాయకులు స్వామి, ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశి యాదయ్య, గార్బేజ్ ఆటో రిక్షా సంఘం అధ్యక్షులు పొన్నకంటి దస్తగిరి, ఏఐటీయూసీ నాయకులు శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర అభ్యర్థి నీలం లత పెద్దులు తరపున మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రచారం

### జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆసక్తి నెలకొంది.. ప్రచార ముందాజలో నీలం లత

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 7(విజన్ ఆంధ్ర) :33, 16 వార్డుల్లో కాంగ్రెస్ సీనియర్ నేత టి. జీవన్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేయకుండా స్వాతంత్ర అభ్యర్థుల తరపున జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరగా సంజయ్‌కుమార్, జీవన్‌రెడ్డి రెండు వర్గాలుగా మారాయి ఈ రోజు స్వాతంత్ర అభ్యర్థుల తరపున 16 వార్డులో బొల్లి శేఖర్, 33 లో నీలం లత తరుపన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు వచ్చిన గుర్తుల ప్లకార్డులతో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించటం చర్చానీయంశమైంది..

## కాంగ్రెస్ అభ్యర్థిఎన్నికల ప్రచారం

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 7 : (విజన్ ఆంధ్ర) 33, 16 వార్డుల్లో కాంగ్రెస్ సీనియర్ నేత టి. జీవన్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేయకుండా స్వాతంత్ర అభ్యర్థుల తరపున జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరగా సంజయ్‌కుమార్, జీవన్‌రెడ్డి రెండు వర్గాలుగా మారాయి ఈ రోజు స్వాతంత్ర అభ్యర్థుల తరపున 16 వార్డులో బొల్లి శేఖర్, 33 లో నీలం లత తరుపన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు వచ్చిన గుర్తుల ప్లకార్డులతో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించటం చర్చానీయంశమైంది..

## మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం..

బోధన్, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : పురపాలక సంఘం, బోధన్ -2వ సాధారణ మున్సిపల్/మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు, 2026 తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఇట్టి పోస్టల్ బ్యాలెట్ ను ఈ నెల 07,08 తేదీలలో ఉపయోగించుకోవలసినదిగా సూచించారు. దీనికోసం అప్లికేషన్ ఫారం 12 కు ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ, ఎపిక్ కార్డ్ జతచేయవలసి ఉంటుందని తెలిపారు.

# బాన్సువాడ అభివృద్ధి కేసిఆర్ హయంలోనే జరిగింది

### మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.....

### ఈనెల 11న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించండి......

బాన్సువాడ ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ అభివృద్ధి జరిగిందంటే కేవలం కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని శనివారం బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి విచ్చేసిన విఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలిపారు. కోయగుట్ట అమరుల స్తూపం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ఊరేగింపు బైక్ ర్యాలీ గజమాలతో కేటీ రామారావుకు కు స్వాగతం పలికిన బి ఆర్ ఎస్ శ్రేణులు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారం సంకన జరిగిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదేళు మంత్రిగా ఐదేళ్లు స్పీకర్గా పదవులు అనుభవించి బాన్సువాడ అభివృద్ధి కి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పదివేల ఇండ్లు మంజూరు ఇచ్చి ఏం పాపం చేసింది కెసిఆర్ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఈ ప్రాంత ప్రజలు కారు గుర్తు పై నమ్మకంతో నిన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే వారి కి ఇచ్చిన బహుమానం ఏమిటి ఇప్పటి వరకు ఏ ఒక రైతుకు ఒక నిరుపేదకు న్యాయం చేశావని ప్రశ్నించిన కేటీఆర్. బాన్సువాడ అభివృద్ధి కేసీఆర్ హయం లో జరిగిందని ఇంకా అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ ప్రభుత్వమే ం ా ఎ ా ల ని బాన్సువాడలో సిసి రోడ్లు డ్రైనేజీ వ ు ు న్సి పా లి టీ భవనాలు డబుల్ బెడ్



రూమ్ ఇండ్లు అర్హులైన వృద్ధుల కు మహిళలకు 2000 పింఛను కేటీఆర్ కిట్టు అమలు చేసిన ఘనత కెసిఆర్ దేనని తెలిపారు. 420 మోసపూరిత వాగ్దానాలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అన్ని విధాలుగా ఆదుకున్న కేసీఆర్ ప్రభుత్వం పనితనాన్ని కి నిదర్శనం గా ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బాన్సువాడ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థు లను కారు గుర్తుపై ఓటు వేసి వారిని గెలిపించాలని కేటీఆర్ బాన్సువాడ ఓటర్ మహాశయుల కు విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ. కారు గుర్తుపై గెలిచిన పోచారం ప్రజలకు మోసం చేశారని ఎద్దేవా చేశారు. బాన్సువాడ అభివృద్ధి చెందాలంటే బి.ఆర్.ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ గా కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని బాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపీటీసీలే పురం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు నార్ల రత్నకుమార్, బీర్ కు సర్పంచ్ అరిగే ధర్మతేజ్, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భీమా సేనా బహ్రెయిన్ శాఖ ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేడ్కర్ 128వ జయంతి వేడుకలు

వేములవాడ ఆర్ సి ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) మాత రమాబాయి అంబేడ్కర్ 128వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా సేనా అధ్యక్షులు జై భీమ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మాత రమాబాయి అంబేడ్కర్ తాను పడిన కష్టం అంతా ఇంతా కాదు. ఇల్లు ఇల్లు తిరిగి పిడికలు అమ్మి పైస పైస కూడబెట్టి ఒక్కపూట అన్నం తిని రెండు పూటలు పస్తులుండి ఆ తల్లి అనారోగ్యం పాలైనా, తన పిల్లలు అనారోగ్యం పాలైన వైద్య ఖర్చులకు ఉపయోగించకుండా తాను పోగుచేసిన డబ్బులను డా బాబా సాహెబ్ అంబేడ్కర్ చదువుల కోసం పంపిన మహనీయురాలు మాత రమాబాయి అంబేడ్కర్. అనారోగ్యంతో తన కళ్ళముందే తన పిల్లలు చనిపోయిన, అంబేడ్కర్ చదువు పట్ల గాని పోరాటం పట్ల గాని ఎలాంటి ఆటంకాలు కలగానీయకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి మాత రమాబాయి అంబేడ్కర్. ఇంతగొప్ప త్యాగం ఎవరు కూడా చేయలేరు అని ఆమె ఆ మహనీయురాలి త్యాగాన్ని స్మరించుకున్నారు. ఆ త్యాగమూర్తుల



ఆశయాలను నెరవేర్చ వలసిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు జై భీమ్ చంద్రశేఖర్, సభాధ్యక్షులు జై భీమ్ జాని, ఉప అధ్యక్షులు అనిల్ కుమార్,కార్యదర్శి విజయ్, ముఖ్య అతిథిగా జై భీమ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాసులు, మల్లయ్య, రాకేష్, దుర్గయ్య, సంజీవ్, గంగాధర్, ఆకాష్ రావు, అనిల్ కుమార్, సునీల్ కుమార్, రోషన్ లాల్, అర్మాన్ అలీ పాల్గొన్నారు.

# అభివృద్ధికి మొదటి అడుగు..!

## పాత నక్ష గొలుసు రహదారి హద్దులు..!

మహాదేవపూర్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల్ శ్రీ కాళేశ్వరం లో రానున్న గోదావరి పుష్కరాలు, మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం, చతిస్గడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, అంతరాష్ట్ర బ్రిడ్జి నుంచి శ్రీ కాళేశ్వరానికి వచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాత నక్ష గొలుసు రహదారి హద్దులు పునరుద్ధీకరణ చేయాలని దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ఆదేశానుసారం కన్నెపల్లి అంతరాష్ట్ర బ్రిడ్జి రోడ్డు నుంచి కాళేశ్వరం మధునపోచమ్మ చెట్టు సమీపం నుండి ఎయిర్టెల్ టవర్ వరకు ఉన్నటువంటి పాత నక్ష గొలుసు రహదారిని రెవెన్యూ శాఖ ద్వారా సర్వే చేసి ఫార్మేషన్ రోడ్డు వేయుట కొరకు హద్దులు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో



కాటారం డిఎస్పి సూర్యనారాయణ మహదేవ్ పూర్ సిఐ వెంకటేశ్వర్లు ,కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ,పంచాయతీరాజ్ డిఇ సాయిలు, ఏఈ సతీష్ ,మహదేవ్ పూర్ తాసిల్దార్ రామారావు , డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ మరియు కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వీపీవో శ్యామ్,మరియు రైతులు ఉన్నారు.

# ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై బిఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయాలి: ఆకుల సతీష్ డిమాండ్

**-ఆకుల సతీష్ డిమాండ్**

**-జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చట్టవిరుద్ధం**

**- ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానమేనని స్పష్టం**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర); మేడ్చల్ జిల్లా జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎదుట ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ధర్నా నిర్వహించి పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన బిఆర్ఎస్ నేతలపై తక్షణమే కేసులు నమోదు చేయాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి సహా ఇతర నాయకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలకు స్థానం ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో పోలీస్ స్టేషన్ను ముట్టడి చేసి విధులకు ఆటంకం కలిగించడం తీవ్రమైన నేరమని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా తలెత్తిన వివాదాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు పోలీసులు చట్టబద్ధంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటారని, అయితే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ నేతలు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాలు చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆకుల సతీష్ విమర్శించారు. అలాగే, 2021 డిసెంబరులో దుండిగల్ ప్రాంతంలో బీజేపీ ఉపాధ్యక్షుడు కీర్తిశేషులు మురళిపై జరిగిన దాడి ఘటనను గుర్తు చేసిన ఆయన, ఆ దాడికి కారణమైన ఎమ్మెల్సీ తమ్ముడు నరేష్ సహా ఇతరులపై కేసులు నమోదు చేయకుండా, రాజకీయ ఒత్తిళ్లతో బాధితులపై కాకుండా బీజేపీకి చెందిన ఏడుగురు నాయకులపై కేసులు పెట్టిన విషయం ప్రజలకు తెలిసిందేనని తెలిపారు. అప్పట్లో బీజేపీ నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేయగానే ఎఫ్ఐఆర్ నమోదు చేయించిన బిఆర్ఎస్ నేతలే, ఇప్పుడు తామే అదే విధంగా వ్యవహరించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో చట్టం అందరికీ సమానంగా ఉండాలని, పార్టీ భేదం లేకుండా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు వెంటనే కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

# మాత రమాబాయి అంబేద్కర్ జయంతికి ఘన నివాళులు

## సూరారంలో ఎమ్మార్పీఎస్--దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేడుకలు



సూరారం, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): మాత రమాబాయి అంబేద్కర్ గారి జయంతిని సూరారంలో ఘనంగా నిర్వహించారు. సూరారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విద్యాభ్యాసానికి మాత రమాబాయి చేసిన త్యాగాలను గుర్తు చేశారు. కొలంబియా యూనివర్సిటీలో చదువుకునే సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వేళ మాత రమాబాయి పిడకలు తయారు చేసి అమ్మి వచ్చిన డబ్బులను మనీ ఆర్డర్ ద్వారా పంపుతూ అంబేద్కర్కు అండగా నిలిచారని వారు వివరించారు. ఆమె చేసిన సేవలు, త్యాగాలు సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 'ప్రేమ అందరికీ శుభోదయం' దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజే జేమ్స్, ఎమ్మార్పీఎస్ నాయకులు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు భూదాల అమర్ బాబు, కాటం దేవయ్య, భూదాల విజయభాస్కరరావు, బాలరాజు బన్సోడే, సాంబ తదితరులు పాల్గొని మాత రమాబాయి అంబేద్కర్కు ఘనంగా నివాళులు అర్పించారు. మాత రమాబాయి అంబేద్కర్ త్యాగాలు, సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని, ఆమె ఆదర్శాలను యువత అనుసరించాలని నేతలు పిలుపునిచ్చారు

# అంబులెన్సులోనే మహిళ ప్రసవం.. తల్లి, బిడ్డ సురక్షితం..

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 07,విజన్ ఆంధ్ర: అంబులెన్సు సిబ్బంది చాకచక్యతతో మహిళ అంబులెన్సులోనే బిడ్డకు జన్మనిచ్చింది. కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన సుజాత అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో అంబులెన్సులో శనివారం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో సదరు మహిళకు నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్సు సిబ్బంది లక్ష్మణ్, వంశీ మహిళకు ప్రసవం చేశారు. అనంతరం దగ్గర్లో ఉన్న తీగుల్ పిహెచ్సి కి తల్లి, బిడ్డను తరలించినట్లు వారు తెలిపారు.



## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్...

బోధన్, ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తో కలిసి నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, లోకల్ బాడీస్ అధికారి అంకిత్ శనివారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను, కౌంటింగ్ హాల్ ను పరిశీలించారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను తనిఖీ చేశారు.

## పంచాయతీ కార్యదర్శి వేధింపుల వల్ల కారోబార్ ఆత్మహత్య...

## కేసు నమోదు చేసిన పోలీసులు..

బోధన్, ఫిబ్రవరి07 (విజన్ ఆంధ్ర) : పంచాయతీ కార్యదర్శి వేధింపుల వల్ల పంచాయతీ కారోబార్ నీరడి బాబు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామానికి చెందిన నీరడి బాబు (38) బోధన్ మండలంలోని పెంటకుర్ద్ గ్రామములో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5న ఉదయం బాబు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 06న శుక్రవారం బాబు మృతి చెందారు. మృతుడి భార్య నీరడి కవిత ఫిర్యాదు ప్రకారం.. పెంటకుర్ద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయభాస్కర్ గత కొంతకాలంగా తన భర్తను మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఇంటి పన్నులు వసూలు చేసి ఇచ్చినప్పటికీ, లెక్కల్లో తేడాలు ఉన్నాయంటూ అందరి ముందు అవమానించారని, తన భర్త గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. ఈ వేధింపుల వల్లే మనస్తాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నారని, దీనికి సంబంధించి బాబు రాసిన ఆత్మహత్య లేఖ కూడా లభ్యమైందని ఆమె పేర్కొన్నారు. తన భర్త మృతికి కారణమైన పంచాయతీ కార్యదర్శి ఉదయభాస్కర్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని భార్య కవిత దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఘనంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు.

బాన్సువాడ ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర) : ఘనంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం రెడ్డి ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. బాన్సువాడ లో ఆత్మీయ మిత్రుడు పాత బాలకృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కి శాలువాతో సన్మానించి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి గణేష్, విజయ్ కుమార్ రెడ్డి నసురుల్లాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొత్తకొండ భాస్కర్ మాజీ జడ్పీటీసీ, ద్రోనవల్లి సతీష్ మాజీ జడ్పీటీసీ, అంజాద్ ఖాన్ సర్పంచ్ సీతాయి పల్లి, సుదర్శన్ గౌడ్, రాథోడ్ నెహ్రూ ఉప సర్పంచ్, నందు గౌలిగూడా, అక్బర్ వార్డ్ మెంబెర్, సుదర్శన్ గౌడ్, అరుణ్, సోయల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ



బాన్సువాడ ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మండల వనరుల కేంద్రంలో శనివారం ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ 2026ను మండల విద్యాశాఖధికారి పి. నాగేశ్వర్ రావు ఆవిష్కరించారు. అనంతరం వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు ఇచ్చిన శిక్షణ ను ఇచ్చిన 05 రోజులను ఈ ఎల్ ఎస్ ఇవ్వుటకు ప్రొసీడింగ్ ఇవ్వాలని వినతి పత్రం ఎస్ జి టి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల అధికారి నాగేశ్వర్ రావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్, మండల అధ్యక్షులు పవార్ హీరాలాల్, మండల కార్యదర్శి హన్మాండ్లు, గౌరవ అధ్యక్షులు వెంకట రమణ, విజయ్ కుమార్, విట్టల్ యాదవ్, రవి, శ్రీనివాస్ నాయక్, పండరి, ఉమ్రుద్దీన్ శ్రీకాంత్, సంతోష్, లక్ష్మణ్, మహేందర్, ఫణీంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు

పెన్ పహాడ్, ఫిబ్రవరి 7( విజన్ ఆంధ్ర) : మండలంలోని చీదేళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మగోపయ్య స్వామి కల్యా ణం శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమతాల కతీతంగా బోనాలు అమ్మవారికి సమర్పించారు. కోలాటాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చె ల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరికల పద్మ శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కీర్తి ఎలమంచయ్య గౌడ్, చెట్ల ముకుందాపురం సర్పంచ్ పొనుగోటి నరేందర్,ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఎడ్ల వెంకట్ రెడ్డి, గుర్రం అమృత రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ టాలెంట్ టెస్ట్‌లో వెంకటాపురం బాలిక 5వ ర్యాంక్

అలంపూర్ ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కిష్టాపురం వెంకటాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కే రాజు పెద్ద కూతురు కె విజయలక్ష్మి ఇవాళ హైదరాబాదులో జరిగిన తెలంగాణ సోషల్ టాలెంట్ టెస్ట్ లో 5వ ర్యాంకు సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా నుంచి పాల్గొన్న విద్యార్థులలో ఏకైక బాలికగా ర్యాంకు సాధించడం విశేషం. వడ్డేపల్లి మండలం తనగల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న కే విజయలక్ష్మి జెడ్‌పిహెచ్ఎం కె కవిత మరియు సోషల్ ఉపాధ్యాయుడు కృష్ణ స్వామి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.




## మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు పైపాడు 1వార్డు లో ఇంటింటికి ప్రచారం చేసి బిఆర్ఎస్ పార్టీ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వరమ్మ ఓటు వేసి వేయించి గెలిపించాలి కోరారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, కంటి వెలుగు, వృద్ధులకు , వితంతువుకు ,వికలాంగులకు పింఛన్లు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు, నూతన కలెక్టర్ కార్యాలయాలు మొదలగు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజా శ్రేయస్ కోసం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అలాంటి గొప్ప నాయకుడే మన కెసిఆర్ అని అన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని అబద్దాల హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు. 6 గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి మూడు సంవత్సరాల లో నడుస్తున్న ఇంతవరకు ఆర్ గ్యారంటీలు అమలు కాలేదు. ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే ప్రజలు మరింత మోసపోయే అవకాశం ఉంది, కాబట్టి ఇప్పటికైనా ప్రజలు టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసినా అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో ఇంటింటి ప్రచారం

### -బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు

గద్వాల ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డులలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మంజుల రాణి,చిత్తారి కిరణ్ తరపున బాసు హనుమంతు నాయుడు ఇంటింటికి విస్తృతంగా తిరిగి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గద్వాల పట్టణంలో నీతివంతమైన పాలన కెసిఆర్ ప్రభుత్వం హయాంలో అందించామని రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు,విశాలమైన క్రీడా మైదానం,24గంటల మంచి నీటి సదుపాయం కల్పించాలని మరోసారి సుపరిపాలన కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రోళ్ల వెకిలి చేష్టలు,అవమానాలు ఎదుర్కొని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాలు అమలులో కెసిఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని రైతు బంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ కెసిఆర్ కిట్టు,కంటివెలుగు,బతుకమ్మ చీరలు,ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసా అందించి సంక్షేమంలో, అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అందుకే కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో విజయం నాంది కావాలని పిలుపునిచ్చారు.గద్వాల టౌన్ మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### 1, 2, 11 వార్డుల్లో భూపతి రెడ్డి పాదయాత్ర

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 07: (విజన్ ఆంధ్ర); మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 1, 2 , 11 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం చేవెళ్ల మున్సిపాలిటీ కోఆర్డినేటర్, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఒకటో వార్డు అభ్యర్థి ప్రసాద్, రెండో వార్డు అభ్యర్థి జ్యోతి రాజేంద్ర, 11వ వార్డు అభ్యర్థి మధుసూదన్ రెడ్డిలకు మద్దతుగా ఆయా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.

ముఖ్యంగా

రేషన్ కార్డు ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సన్న బియ్యం,

ఒకే విడతలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ,

సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డుల జారీ,

ఎస్సీ వర్గీకరణ పూర్తి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వంటి అనేక



సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని, అదే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలోని మొత్తం 18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపును ఎవ్వరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీలోనే లేరని, ప్రజలు ఆ రెండు పార్టీలను తిరస్కరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపే ప్రజల ఆకాంక్షగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి సమతా వెంకటరెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌన్లా శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గడ్డమిధి పెంటయ్య, బ్లాక్ అధ్యక్షులు పడాల ప్రభాకర్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, రాధాకృష్ణ, జలీల్ ఖాన్తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుపత్రాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శ డాక్టర్. ఎస్ ఏ సంపత్ కుమార్



అలంపూర్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పార్వతమ్మ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. తుపత్రాల ప్రాంత అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి కోటి రూపాయలను కేటాయించడం జరిగిందని, వాటిలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు, పాఠశాల అభివృద్ధి లాంటి అనేక అంశాలు పొందు పరిచారని సంపత్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే అభివృధి సాధ్యం కనుక చేతి గుర్తు పైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఓటర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

### -చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్



అలంపూర్ ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): ఐజ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నరసమ్మ తరపున ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, కేసీఆర్ ఆశీస్సులతో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్, గడప గడపకు తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేసి నరసమ్మ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీతోనే ఐజ పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) ఘనంగా రథోత్సవం (తేరు)

అలంపూర్ ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి 2026 సంవత్సరం బ్రహ్మోత్సవాలకు(జాతరకు) ఆలయ కమిటి అధ్వర్యంలో ఫిబ్రవరి 06 శుక్రవారం రాత్రి రథోత్సవం (తేరు)తో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలంతో ఊరేగపుగా అయిజ పుర వీదులగూండ శ్రీ అంజనేయ స్వామి దేవాలయంకు చెరుకోని తిరుగు ప్రయనించి స్వామి వారి దేవాలయంకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమీటి సభ్యులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జోరు

### 16వ వార్డులో కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో 16వ వార్డులో విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం ద్వారా కాంగ్రెస్ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జకీర్, డివిజన్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. ప్రజల నుంచి కూడా ప్రచారానికి మంచి స్పందన లభించిందని నాయకులు పేర్కొన్నారు.

## ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో నూతన కూరగాయల మార్కెట్ ప్రారంభం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో శనివారం రోజున నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో కూరగాయల మార్కెట్ ప్రారంభంతో స్థానిక రైతులకు తమ పంటలను నేరుగా విక్రయించే అవకాశం లభించడంతో పాటు, గ్రామస్తులకు స్వచ్ఛమైన కూరగాయలు అందుబాటులోకి రానున్నాయని సర్పంచు తెలిపారు. మధ్యవర్తుల అవసరం లేకుండా రైతులు నేరుగా వినియోగదారులకు విక్రయించుకోవడం వల్ల ఆర్థిక లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు మరిన్ని చేపడతామని గ్రామ



పాలకవర్గం హామీ ఇచ్చింది. నూతన మార్కెట్ గ్రామ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# 18 వార్డు బీజేపీ అభ్యర్థి బోయ రేణుక గెలిపించండి

### బిజెపి మునిసిపల్ ఇంచార్జ్ కొలను శంకర్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి

అలంపూర్ ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో 18 వార్డు బోయ రేణుక మధు తరుపున ప్రచారం లో బిజెపి మునిసిపల్ ఇంచార్జ్ కొలను శంకర్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మునిసిపల్ కి వచ్చే నిధులలో సింహ భాగం కేంద్రం నుండి వచ్చేవి అని గతం లో ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ కనీస నిధులు కూడా ఇవ్వడం లేదు అని వారు అన్నారు. రెండు పార్టీలు రాష్ట్రను అప్పుల పాలు చేసి మొత్తం అవినీతి పాలన చేశారు. అభివృద్ధి మాత్రం సూన్యం అని, కాబట్టి బీజేపీ అభ్యర్థులను గెలిపించండి అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో



పట్టణం అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, వడ్డేపల్లి మండల మాజీ అధ్యక్షులు నర్సింహా, అశోక్, బోయ వెంకటేష్ తదితరులు పాలుగోన్నారు.

## శ్రీనిధి గ్లోబల్ స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ప్రాంతంలో ఉన్న శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రావుల శేషగిరి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా కలుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, పేరారెడ్డి, రవికాంత్, మంజునాథ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. స్కూల్ యాజమాన్యం కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శివరాత్రి సందర్భంగా శివాలయం పరిధిలో సానిటేషన్ పనుల పరిశీలన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని ఇంద్ర నగర్ ప్రాంతంలో ఉన్న శివాలయం పరిధిలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను బీజేపీ నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి









పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశమున్నందున పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి పండుగ సందర్భంగా ఆలయాల పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని రావుల శేషగిరి అన్నారు.

**అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న వేములవాడకు మీ ఓటుతో బలమివ్వండి.**

**మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.**

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వేములవాడ పట్టణంలోని 21 వార్డు, కోలయ్యర్ మస్తాన్ కు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు తిరుగుతూ గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు... చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను విప్ అభ్యర్థించారు.

# ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

గంభీరావుపేట ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహంతో పాటు, రమాబాయి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మాట్లాడుతూ,సామాజిక రాజకీయ సందర్భంలో రమాబాయి పాత్ర అంబేద్కర్ కులవ్యవస్థ, అసమాన తలపై పోరాడుతున్న కాలంలో కుటుంబ జీవితం చాలా కష్టసాధ్యమైనది. నిరంతర ప్రయాణాలు, విదేశీ చదువులు, ఆర్థికఇబ్బందులు ఇవన్నీ రమాబాయి భుజాల మీదే పడ్డాయి. భర్త ఆలోచ నలకు భరోసాగా నిలిచింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, జిల్లా నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్కుమార్, మండల నాయకులు వార్డు సభ్యులు ఎగదండి అర్జున్, దోసల శంకర్ గన్నే నాగరాజు తో పాటు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## సంజయ్ గాంధీ నగర్‌లో ఉచిత హెల్త్ అండ్ డెంటల్ క్యాంప్

**-ప్రజారోగ్యానికి సేవా కార్యక్రమాలు కీలకం: బీఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్‌లో ఉన్న సాయి లత మోడల్ స్కూల్‌లో ఉచిత హెల్త్ అండ్ డెంటల్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ దయాకర్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ సౌజన్యంతో ఈ ఆరోగ్య శిబిరం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు ఆర్టీసీ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. శిబిరంలో అనేక మంది స్థానికులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, దంత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, రవి కుమార్, ప్రసాద్ నాయుడు, డేవిడ్, నవీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# సీఎం కప్ పోటీల్లో మల్యాల బాలికల జోరు వాలీబాల్‌లో బంగారు విజయం

మల్యాల. ఫిబ్రవరి 07( విజన్ ఆంధ్ర ): మల్యాల మండలం ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థిని విద్యార్థులు చొప్పదండి నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలలో మల్యాల మండల బాలికల జట్టు తమ అద్భుత ప్రతిభతో సత్తా చాటింది. మల్యాల మండల బాలికల జట్టు ప్రత్యర్థులపై పైచేయి సాధించి ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్) కైవసం చేసుకుంది. నువ్వా-నేనా అన్నట్లు సాగిన కబడ్డీ పోటీలలో మల్యాల జట్టు గట్టి పోటీనిచ్చి ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్) సాధించింది. ఈ సందర్భంగా విజేతలను ఉద్దేశించి మల్యాల ఎంపీడీఓ స్వాతి మరియు ఎం ఈ ఓ జయసింహారావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యమని, మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయికి వెళ్లి పతకాలు సాధించడం గర్వకారణమని




కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పడాల విశ్వప్రసాద్, బాబాలక్ష్మి, గంగాసాగర్, శేఖర్, రమేష్, అనిల్, మధులిక తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి ప్రతిభను చాటిన బాలికల జట్టును స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ లైన్‌కే నా కట్టుబాటు.. పార్టీ వీడే ప్రసక్తే లేదు

**ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదు**

**మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య**

గద్వాల ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ బుధవారం స్థానిక నాయకత్వంపై నిప్పులు చెరిగారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని ఆమె రాజకీయ వ్యభిచారం గా అభివర్ణించారు. రాహుల్ గాంధీని, సంపత్ కుమార్‌ను అవమానించిన శక్తులపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని అన్నారు.రాష్ట్రమంతా ఒక తీరుగా ఉంటే, గద్వాలలో మాత్రం విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు రాష్ట్ర నేతలు మహేష్ కుమార్ గౌడ్, దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లను సైతం ఈ ప్రాంత నేతలు అవమానించారని ఆమె ఆరోపించారు. బహుజన బిడ్డను అనగదొక్కడానికి కుయుక్తులు పన్నుతున్న శక్తులపై త్వరలోనే రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే తీరుపై సరిత ఘాటు విమర్శలు చేశారు. ఒక్కోసారి



ఒక్కో మాట మార్చే ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఎవరు కాపాడారో రాష్ట్ర నాయకత్వానికి తెలుసని, త్వరలోనే అసలు నిజాలు బయటకు వస్తాయని ఆమె పేర్కొన్నారు.నేను పార్టీ వీడే ప్రసక్తే లేదని అన్నారు.తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లైన్‌కు కట్టుబడి పని చేస్తున్నానని, పార్టీపై తనకు పూర్తి నమ్మకం ఉందని సరిత స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు. నాపై నమ్మకం ఉంచిన అభ్యర్థులను ఖచ్చితంగా గెలిపించుకుంటాను అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కుట్రలు చేసే వారికి కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపాలిటీలో బిజెపి గెలిస్తేనే అభివృద్ధి

**బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి**

గద్వాల ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ హయాంలో గద్వాలలో జరిగిన అభివృద్ధి ఎలా ఉంటుందో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అలాంటి అభివృద్ధి జరుగుతుందని బిజెపి పార్టీ జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి అన్నారు.

శనివారం గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 17,18వ వార్డులో బిజెపి అభ్యర్థి కె.మానస త్యాగరాజు, అనురాధ దేవి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ

గద్వాలలో ప్రస్తుతం ఎలాంటి రాజకీయం నడుస్తున్నదో ప్రజలందరికీ తెలుసు అని అభివృద్ధి జరగాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో కె.మానస త్యాగరాజు,అనురాధ దేవి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల నుండి పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఉద్యమకారులకు తగిన వాటా ఇవ్వాలి

**ప్రభుత్వ హామీలు అమలు చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం: కుత్బుల్లాపూర్ మలివిడత ఉద్యమకారుల హెచ్చరిక**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మలివిడత ఉద్యమకారుల సమావేశం శనివారం హెచ్ఎంటి నల్ల పోచమ్మ దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమకారుల హక్కుల సాధన కోసం కీలక తీర్మానాలు చేయగా, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఎన్నికల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉద్యమ నాయకులు, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల స్థలాలు, గుర్తింపు కార్డు, హెల్త్



కార్డులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తమ ఉద్యమ కార్యాచరణను మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కస్తూరి బాలరాజు, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, గుమ్మడి మధుసూదనా రాజు, లక్ష్మణ్ గౌడ్, చిలుక సతీష్, మేడి చంద్రశేఖర్, సురేష్ గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొని ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అలాగే జేఏసీ నాయకులు ముదిరెడ్డి అశోక్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, రవీందర్ ముదిరాజ్తో పాటు పలువురు ఉద్యమకారులు, నాయకులు ఈ సమావేశానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఉద్యమకారుల ఐక్యతే తమ బలమని, హక్కుల సాధన వరకు పోరాటం ఆగదని నేతలు స్పష్టం చేశారు.

# విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న పాలకులు

**-సమరశీల ఉద్యమాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**




అచ్చంపేట ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర) : ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్యాని, ఆ విద్యనే నేటి పాలకులు భ్రష్టుపట్టిస్తున్నారని, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు..శనివారం అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలోని టిఎన్ జిఓ భవన్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా 2వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్ అధ్యక్షత వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, రాష్ట్రంలో రేషనలైజేషన్ పేరుతో 3,680 ప్రభుత్వ పాఠశాలల మూసివేయాలని చూస్తున్నారని, విద్యాసంస్థలు ప్రారంభమై ముగింపు దశకు వచ్చిన విద్యార్థులకు న్యాయమైన వసతులు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి అన్నారు. బాసర విద్యార్థుల బాధలు తీర్చలేని స్థితిలో పాలకులు ఉన్నారని, ఆశ్రమ విద్యాసంస్థల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు అల్లాడుతున్నారని దీనికి కారణాలేమిటో ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేస్తాలేదని ఆరోపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులను ఉద్యోగం నుండి తొలగించాలని అన్నారు. జూనియర్ కళాశాల్లో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ , సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, 22 జిల్లాల్లో సైతం విద్యాధికారులు లేరని, కళాశాల విద్యాలో 7550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీలల్లో 2560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యాశాఖ చోద్యం చూస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు .ఫయాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరగని పోరాటాలు గావించాలని వారు అన్నారు, పాలకవర్గాల పనితీరు విద్యారంగంపై సరిగా పనిచేయడం లేదని అన్నారు, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమైయ్యారని దుయ్యబట్టారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కావలంటే పోరాటాలే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, బలముల ప్రేమ్ కుమార్, సిపిఐ అచ్చంపేట నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు అభిలాష్, అనూష, శిరీష, నరేష్, బాలాజీ, అర్జున్, భాను ప్రసాద్, వెంకటేష్, సరిత, ఇందు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, మండల సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలి



గద్వాల ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో మహిళలకు ఇచ్చే వివిధ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర ఎండి సబిత అన్నారు. శనివారం గద్వాలలో పర్యటించిన ఆమె రాస్ మొబైల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం 2025 సంవత్సరంలో క్రిస్మస్ సందర్భంగా వివిధ చర్చిలకు వైట్ వాష్, ఎలక్ట్రికల్ లైటింగ్ కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పలు చర్చిలను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ ఇంచార్జి జిల్లా అధికారిని నుషిత, సొసైటీ మేనేజర్ బెనహర్ రాస్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కేతకీ సంగమేశ్వర ఆలయంలో దురుసు

# ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-- ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ డిమాండ్**



జహీరాబాద్, ఫిబ్రవరి 07 (విజన్ఆంధ్ర): ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌తో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం దేవదాయ శాఖ కమిషనర్‌కు ఆయన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ, ఆలయంలో కొంతమంది అనధికారిక పూజారులు ఆలయ నిబంధనలు పాటించకుండా భక్తులతో పూజలు నిర్వహిస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు చైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ అంశంపై చైర్మెన్ విచారణ చేపడుతుండగా ఓ అనధికారిక పూజారి అడ్డగోలుగా మాట్లాడి దురుసుగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఆలయ ఈవో సమక్షంలోనే ఈ ఘటన జరిగినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. వెంటనే ప్రస్తుత ఈవోను తొలగించి, స్థానికుడికి ఈవో బాధ్యతలు అప్పగించాలని దేవదాయ శాఖ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ఇకపై ఆలయంలో జరిగే ప్రతి పూజ తప్పనిసరిగా రశీదు రూపంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. సంబంధిత ఎండోమెంట్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# గజ్వేల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి : కూన శ్రీశైలం గౌడ్

## ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం జోరుగా ప్రచారం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7: (విజన్ ఆంధ్ర); మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శనివారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ, 8వ, 9వ, 10వ, 11వ మరియు 12వ వార్డులలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు కప్ప మమత, గూగుల్లోత్ విజయ, ఉపేందర్ రెడ్డి, గౌరవు స్వామి, శిరిన్ బేగం, వెల్దంద నరసింహా రెడ్డి లకు మద్దతుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి లు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, గజ్వేల్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజంగా ప్రజలకు చేరాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు లభిస్తే గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలపై స్పందించిన ఆయన, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ఆర్అండ్ఆర్ (=ఆ=) ప్యాకేజ్ నిధులు, పునరావాస సమస్యలు, ఇతర మౌలిక వసతుల లోపాలపై సమగ్రంగా ప్రభుత్వంతో చర్చించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గజ్వేల్ పట్టణంలోని ప్రసిద్ధ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం, స్థానిక గౌడ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌడ సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్, సంఘ సభ్యులు జంగం రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, నరునె గౌడ్ తదితరులు, అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిప్నెల్లిలో మాతా రమాబాయి అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



తానూర్,ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): మండలంలోని హిప్నెల్లి గ్రామంలో మాతా శ్రీ రమాబాయి అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,

?గ్రామ సర్పంచ్ గంగా సాగర -శివరాం మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన విజయాల వెనుక రమాబాయి త్యాగం వెలకట్టలేనిదని, ఆమె జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు,ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు వైశాలి, వర్ష , గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# బౌద్ధ నగర్‌లో 'ఫిట్ 365 -- ది బిగ్ ఐరన్ హౌస్' జిమ్ ప్రారంభం

## రిబ్బన్ కట్ చేసి జిమ్‌ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

జీడిమెట్ల, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బౌద్ధ నగర్‌లో ఎస్. శరత్ చంద్ర గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్ 365 (ది బిగ్ ఐరన్ హౌస్) జిమ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి రిబ్బన్ కట్ చేసి జిమ్‌ను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా భరత్ సింహ రెడ్డి మాట్లాడుతూ, నేటి యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, క్రమమైన వ్యాయామం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. ఆధునిక పరికరాలు, నిపుణుల మార్గదర్శకత్వంతో ఏర్పాటు చేసిన ఫిట్ 365 జిమ్ ప్రాంత ప్రజలకు



ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిమ్ నిర్వాహకులు ఎస్. శరత్ చంద్ర గౌడ్ మాట్లాడుతూ, స్థానిక యువతతో పాటు మహిళలకు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అందుబాటు ధరలతో నాణ్యమైన ఫిట్‌నెస్ సేవలను అందిస్తామని పేర్కొన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, సతీష్ చక్రవర్తి, సంతోష్, మురళి, వర్మ, రోహిత్, సుబ్బు, గణేష్, గణపతి, కార్తీక్, మహేష్, విశాల్, అభిలాష్ తదితరులు పాల్గొని జిమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు



పెన్ పహాడ్, ఫిబ్రవరి 7( విజన్ ఆంధ్ర) : మండలంలోని చీదేళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మగోపయ్య స్వామి కళ్యా ణం శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమతాల కతీతంగా బోనాలు అమ్మవారికి సమర్పించారు. కోలాటాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చె ల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరికల పద్మ శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కీర్తి ఎలమంచయ్య గౌడ్, చెట్ల ముకుందాపురం సర్పంచ్ పొనుగోటి నరేందర్,ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఎడ్ల వెంకట్ రెడ్డి, గుర్రం అమృత రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

## - బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మద్యం, ధన ప్రలోభాలతో ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల అక్రమాలను వీడియోల్లో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం అత్యంత హేయమైన, నీచమైన చర్యగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నేత బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రజలకు నిజాలు తెలియకూడదనే భయంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నమే ఈ దాడుల వెనుక ఉన్న అసలైన ఉద్దేశమని ఆయన ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై దాడులు చేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. కోదాడ నియోజకవర్గంలో జర్నలిస్టులపై జరిగిన ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్న ఆయన, దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా కఠిన చర్యలు



తీసుకోవాలని పోలీస్ శాఖను గట్టిగా డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ గుర్తు చేశారు.

# కౌన్సిలర్లను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేసిన పోచారం భాస్కర్ రెడ్డి

## ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

బాన్సువాడ ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర). కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల ను గెలిపించాల ని శనివారం పలు వార్డు ల్లో విస్తృతంగా ప్రచారం చేసిన ఉమ్మడి నిజామాబాద్ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ పట్టణం లో ని 3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హకీమ్, 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గైక్వాడ్ రుక్మిణి, 18 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి రేష్మా బేగం ఏజాజ్ కి మద్దతు గా ఆయా వార్డులలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన కౌన్సిలర్ అభ్యర్థుల కు మీ అమూల్యమైన ఓటును ? చేతి గుర్తుకు వేసి హకీమ్, గైక్వాడ్ రుక్మిణి, రేష్మా బేగం ఏజాజ్ ల ను బారీ మెజారిటీ తో కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పోచారం భాస్కర్ రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం లో బాన్సువాడ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ కార్మిక-రైతు వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: సీఐటీయూ

జీడిమెట్ల, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని షాపూర్ నగర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్రంలోని బీజేపీ అనుకూల కార్మిక సంఘం బీఎంఎస్‌ను మినహాయించి మిగిలిన అన్ని కేంద్ర కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. గ్రామీణ బందుకు వ్యవసాయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సైతం సిద్ధమవుతుండటంతో



ఈ ఉద్యమం మరింత విస్తృతమవుతోందని పేర్కొన్నారు.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ, కార్మిక వర్గంపై దాడి చేస్తోందని ఆరోపించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికులకు భద్రత కల్పించేలా చట్టాలను సవరించాలని చాలా కాలంగా కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, వాటిని పక్కనపెట్టి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు. కొత్త లేబర్ కోడ్‌ల ద్వారా ఎనిమిది గంటలకు మించి పని చేయించుకునే అవకాశం కల్పించడం ద్వారా కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని, ఇది కార్పొరేట్ సంస్థలు మరియు పెద్ద పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూర్చేందుకే తీసుకువచ్చిన చట్టాలని స్పష్టం చేశారు. ఈ పరిస్థితులను మార్చాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, జాతీయ ఫెడరేషన్లు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు.

ఈ సమ్మె కేవలం కార్మికులు, ఉద్యోగులు, రైతుల సమస్యలకే పరిమితం కాకుండా మొత్తం దేశ ప్రజల ప్రయోజనాల రక్షణ కోసం జరుగుతున్న పోరాటమని అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేవరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కే. శీను, నర్సింలు, ఆంజనేయులు, సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## వార్డు నెంబర్ 45,46,47,48 లలో... ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ... ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య కలిసి వార్డు నెం. 45, 46 ,47, 48 లలో పాల్గొని నిర్వహించిన ప్రచార సభకు ప్రజల నుంచి అన్ని వార్డులలో అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఆదిలాబాద్ పట్టణం త్వరలోనే అభివృద్ధి దిశగా మారుతుందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయని, పట్టణ అభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఏఐఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మద్దతుతో రాజకీయాలు చేస్తున్నారని, మళ్లీ 'తోపుడు బండ్లు' సమస్యను చౌక్లలోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఏఐఎంఐఎంను అధికారంలోకి తీసుకురావడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. డబ్బు రాజకీయాలకు మోసపోవద్దని ప్రజలను కోరారు.ఓట్లను చీల్చవద్దని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయవద్దని స్పష్టం చేశారు.అవినీతి రహిత నాయకులని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగురాలి

### - ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణం పరిధిలోని వార్డ్ నెంబర్ 13 సుభాష్ నగర్ అభ్యర్థి సాజిదా బేగం- జహీర్ తరపున ప్రచార కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్ తో కలిసి పాల్గొన్న డిసిసి అధ్యక్షులు డా నరేష్ జాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విన్నవించారు, కాంగ్రెస్ పార్టీ అంటే గరీబోళ్ల పార్టీ అని గరీబోళ్ల సమస్యలు తీర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మీ వార్డులో ఇందిరమ్మ ఇల్లు రావాలన్న రోడ్లు నాలాల అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విన్నవించారు. కుల మతా లతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి పార్టీకి ఓటు వేయకూడదని తెలిపారు,గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పేదలకు కూడా ఇల్లు నిర్మించలేదని యువకులకు ఉద్యోగాలు రాలేదని, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదని తెలిపారులి .

ప్రస్తుతం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, పేదలకు సన్నబియ్య పథకం, నా పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాబట్టి ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ వార్డ్ అభివృద్ధి చేసుకోవాలని విన్నవించారు, ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి , మాజీ డిసిసి సాజిద్ ఖాన్ , మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గండ్రత్ సుజాత , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లె పూల నరసయ్య , మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి , కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , బాలూరి గోవర్ధన్ రెడ్డి ,ఏలేటి అశ్విన్ రెడ్డి , జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ , జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ ,బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ ,గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ ,జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్ , స్థానిక మాజీ కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్ , ఆయాజ్ , రౌనాక్, మెహబూబ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులి

## 35 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని...సభా జరీన్- వసీం కు మద్దతుగా భారీ ప్రచారం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07,,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక 35 వ వార్డు శాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న...సభా జరీన్ కు మద్దతుగా ఆమె భర్త అబ్దుల్ వసీం,మాజీ కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, సీనియర్ నాయకురాలు ముంతాజ్ బేగం మరియు సభా జరీన్ మద్దతు దారులు పెద్ద ఎత్తున వార్డు లోని ఇంటింటా ప్రచారం నిర్వహించారు... ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, అబ్దుల్ వసీం,టౌన్ ప్రెసిడెంట్ సమీర్ లు మాట్లాడుతూ...కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విన్నవించారు, కాంగ్రెస్ పార్టీ అంటే గరీబోళ్ల పార్టీ అని గరీబోళ్ల సమస్యలు తీర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మీ వార్డులో ఇందిరమ్మ ఇల్లు రావాలన్న రోడ్లు నాలాల అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విన్నవించారు. కుల మతా లతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి పార్టీకి ఓటు వేయకూడదని తెలిపారు,గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పేదలకు కూడా ఇల్లు నిర్మించలేదని యువకులకు ఉద్యోగాలు రాలేదని, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదని తెలిపారు . ప్రస్తుతం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, పేదలకు సన్నబియ్య పథకం, నా పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాబట్టి ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సభా జరీన్ ను గెలిపించి 35 వార్డ్ అభివృద్ధికి మద్దతుగా నిలవాలని కోరారు.

## ముత్యంపేట గ్రామ ప్రధాన రహదారి పై గుంతల పూడ్చివేత

మల్యాల. ఫిబ్రవరి 07( విజన్ ఆంధ్ర) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం పూడ్చివేశారు. కొండగట్టు నుండి ముత్యంపేట వరకు ఉన్న ప్రధాన రహదారి ఇరువైపులా భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారం ఆదిరెడ్డి. ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి వార్డు సభ్యుడు పంజాల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా తయారుదారునికి 25,000 రూపాయలు జరిమానా

బోథ్, ఫిబ్రవరి 07 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని నాగపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ సచిన్ తండ్రి ఉత్తమ్ అనే వ్యక్తి పలుమార్లు గుడుంబా తయారు చేస్తూ దొరకడంతో బోథ్ తహసీల్దార్ రూ 25,000/- రూపాయలు జరిమానా విధించినారు, జరిమానా ను సదరు వ్యక్తి తో శనివారం చాలనా రూపం లో 25,000 రూపాయలు కట్టిశీచినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపినారు. ఎవరైనా మహారాష్ట్ర కి చెందిన లిక్కర్ గానీ, గుడుంబా , బెల్లం కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపినారు.

## ఘర్ ఘర్ కార్ - హర్ ఘర్ కార్

### వార్డులు 6,7,8 ల్లో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ....బోథ్ ఎమ్మెల్యే

### నిర్మల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం....బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నిర్మల్ , ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) నిర్మల్ పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శనివారం సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వార్డులు 6,7,8 లో గడపగడపకి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ సైనికులుగా వార్డు, పట్టణ ప్రజలకు సేవ చేయడానికి వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. జనం నుంచి అందుతున్న విశేష స్పందనతో తెలుస్తుంది నిర్మల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి ఉన్నారు.

## 35 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని...సభా జరీన్- వసీం కు మద్దతుగా భారీ ప్రచారం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07,,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక 35 వ వార్డు శాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న...సభా జరీన్ కు మద్దతుగా ఆమె భర్త అబ్దుల్ వసీం,మాజీ కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, సీనియర్ నాయకురాలు ముంతాజ్ బేగం మరియు సభా జరీన్ మద్దతు దారులు పెద్ద ఎత్తున వార్డు లోని ఇంటింటా ప్రచారం నిర్వహించారు... ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, అబ్దుల్ వసీం,టౌన్ ప్రెసిడెంట్ సమీర్ లు మాట్లాడుతూ...కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విన్నవించారు, కాంగ్రెస్ పార్టీ అంటే గరీబోళ్ల పార్టీ అని గరీబోళ్ల సమస్యలు తీర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మీ వార్డులో ఇందిరమ్మ ఇల్లు రావాలన్న రోడ్లు నాలాల అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విన్నవించారు. కుల మతా లతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి పార్టీకి ఓటు వేయకూడదని తెలిపారు,గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పేదలకు కూడా ఇల్లు నిర్మించలేదని యువకులకు ఉద్యోగాలు రాలేదని, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదని తెలిపారులి .

ప్రస్తుతం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, పేదలకు సన్నబియ్య పథకం, నా పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాబట్టి ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సభా జరీన్ ను గెలిపించి 35 వార్డ్ అభివృద్ధికి మద్దతుగా నిలవాలని కోరారు.

# కట్టమైసమ్మ జాతర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల సూచనలు**

**- భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు**

సురారం, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): సురారం ప్రాంతంలో నిర్వహించనున్న ప్రసిద్ధ శ్రీ కట్టమైసమ్మ జాతరను పురస్కరించుకుని, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల పాటు ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి రానున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. జాతర నేపథ్యంలో భక్తుల రాకపోకలు భారీగా పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ రద్దీ నివారణతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలుగా ఈ ఆంక్షలను అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు ఫిబ్రవరి 8వ తేదీ ఉదయం 5.00 గంటల నుంచి ఫిబ్రవరి 9వ తేదీ రాత్రి 11.30 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.

భారీ వాహనాలకు మార్గ మళ్లింపులు

జాతర సజావుగా నిర్వహించేందుకు భారీ వాహనాల రాకపోకలపై ప్రత్యేక నియంత్రణలు విధించినట్లు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

బాలానగర్ నుంచి గండిమైసమ్మ వైపు వెళ్లే భారీ వాహనాలు జీడిమెట్ల -- ఇండస్ట్రియల్ ఏరియా -- దూలపల్లి రోడ్ -- బహదూర్‌పల్లి ఎక్స్ రోడ్ మార్గం గుండా గండిమైసమ్మ వైపు మళ్లించబడతాయి అన్నారు.

గండిమైసమ్మ ఎక్స్ రోడ్ నుంచి బాలానగర్ వైపు వచ్చే భారీ వాహనాలు బహదూర్‌పల్లి జంక్షన్ -- దూలపల్లి గ్రామ జంక్షన్ -- ఇండస్ట్రియల్ ఏరియా -- జీడిమెట్ల కామన్ -- శాపూర్‌నగర్ మార్గం ద్వారా బాలానగర్ వైపు వెళ్లాలని సూచించారు.

ప్రజలకు ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

జాతర సందర్భంగా అమలు చేస్తున్న ట్రాఫిక్ ఆంక్షలను వాహనదారులు, ప్రజలు గమనించి ముందస్తుగా ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరారు. జాతర రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

ట్రాఫిక్ నియంత్రణ చర్యలు విజయవంతంగా అమలయ్యేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలి.**

**కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నశించాలి**

**------ జఐఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి**



ఉట్నూర్ , ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) ఈ నెల ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త ప్రవర్తిక సమ్మెను జయప్రదం చేయాలని శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కాన్ఫరెన్స్ హాల్ లో 5 మండలు ఉట్నూర్, ఇంద్రవెల్లి,నార్నూర్, గాదిగూడ సిరికొండ మండలాల సమ్మె సన్నాహాక సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి హాజరై మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఐదు మండలాల కార్మికులు మండల కేంద్రాలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతుంది కార్మికుల హక్కులను కాలరాసేందుకు పన్నగం పడుతుంది. 29 కేంద్ర కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ అమలు చేసింది చూస్తున్నారు కావున నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది కార్మికులు అడిగేవి గొంతమ్మ కోరికలు కావు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు. కార్మికులు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న జిల్లా కోశాధికారి కే.సునిత, జిల్లా ఉపాధ్యక్షులు నైతం శోభ, డి వెంకటమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అర్కా వెంకట్రావ్, అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి రత్నమాల, జిల్లా నాయకులు పి.లక్ష్మి స్వర్ణలత,కుశవర్త,సుభద్ర, ఆశా యూనియన్ జిల్లా నాయకులు ఓ.కాంత,గంగమ్మ, రజిత, సురేఖ, గ్రామపంచాయతీ యూనియన్ ఉట్నూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్రం సోనీరావు, ఆత్రం సుందర్ మండల అధ్యక్షులు సంతోష్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు రాంషో, రాజు, చిత్రు రాజశేఖర్,గంగారాం, గోవింద్, మధు, బిల్డింగ్ యూనియన్ మండల నాయకులు భీమ్ కుమార్ ,జగదీష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కంది శ్రీనివాస రెడ్డి**

**పలు వార్డులలో పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం**

**రణదివే నగర్ లో భారీ ర్యాలీ**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07,( విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ప్రజాపాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో 36, 15,16,17,18,19,20వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే ఎల్లప్పుడూ కాలనీ వాసులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. చేతిగుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రణదివే నగర్ లో భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం చెప్పినట్టుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ , కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేస్తూ సంక్షేమ పాలన అందిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలలో హామీ ఇచ్చినట్టుగా త్వరలో ప్రతీ మహిళకు 2500 రూపాయలు కూడా అకౌంట్ జమ కానున్నాయన్నారు.ఇంత మంచి ప్రభుత్వాన్ని ఆదరించి ఓట్లతో ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.ఆదిలాబాద్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే 49 వార్డుల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు, నాయకులు అడ్డి భోజారెడ్డి, కొండా గంగాధర్, రంగినేని శాంతన్ రావు, దీపక్ రావు,రాజా రెడ్డి,రవీందర్ రెడ్డి ప్రశాంత్, శ్రీలేఖ సర్పంచులు వెంకట్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, రావుత్ అచ్యుత్, ఇందూర్ వామన్

ఉపసర్పంచ్ నిమ్మల గౌతమ్ రెడ్డి గణపతి రెడ్డి, ఎల్టీ భోజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ , దుర్గానగర్ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గండ్రత్ సుజాత ల ప్రచారం..

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక రామ్ నగర్, దుర్గానగర్ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత తో కలిసి ఇంటింటికి తిరుగుతూ వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు.

## రణదీవెనగర్ లో సీపీఎం అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ సిపిఎం జిల్లా నాయకుల ప్రచారం ప్రశ్నించే గొంతుకను కౌన్సిల్ లోకి పంపించండి..



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) సిపిఎం పార్టీ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రణదీవెనగర్ 18వ వార్డు అభ్యర్థి జంజర్ల విజయ గెలుపును కాంక్షిస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లంక రాఘవులు ,సీనియర్ నాయకులు బండి దత్తాత్రి ,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పూసం సచిన్ ,అన్నమొల్ల కిరణ్ లు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ రణదీవెనగర్ కాలనీ సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిందన్నారు .ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు రేషన్ కార్డులు పక్కాఇండ్లు ,రోడ్లు ,నాళీలు నిర్మాణం చేసి వార్డు అభివృద్ధికి సిపిఎం ఎనలేని కృషి చేసిందన్నారు . డబ్బు ,మందు ,కులం ,మతం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న బీజేపీ ,కాంగ్రెస్ బి.ఆర్ .ఎస్ . ల ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .మంజుల,ఎన్ .స్వామి ఎం .గంగన్న ,ఆత్రం కిష్టన్న , ఉయికే విష్ణు, నాయకులు ఆత్రం సక్కు ఆత్రం తానుష్ , కోవే శకుంతల,మీన,ఎస్ .లక్ష్మీ అభ్యర్థి జంజర్ల విజయ పాల్గొన్నారు .

## లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సతో గర్భాశయ ఫైబ్రాయిడ్ తొలగింపు

**ఆపరేషన్ సక్సెస్ చేసిన మలక్పేట యశోద హాస్పిటల్ వైద్య బృందం**

మిర్యాలగూడ , ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర) :మహిళల్లో అరుదుగా వచ్చే గైనకాలజీ సమస్యలలో మలక్పేట యశోద హాస్పిటల్ వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా పూర్తి చేసారు. శనివారం మిర్యాలగూడలోని స్వాగత్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శస్త్ర చికిత్సకు సంబంధించి వివరాలను ప్రముఖ గైనకాలజీ వైద్యులు జోష్న అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర శ్రీనివాస తో కలిసి వివరాలు వెల్లడించారు. 29 ఏళ్ల వయసున్న ఓ మహిళ గత మూడు నెలలుగా పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ తీవ్రమైన రక్తస్రావంతో తమ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సంప్రదించారు. మొదటగా ఎమ్మార్ వైద్య పరీక్షల్లో 20 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న భారీ పెడిం క్యాలేటెడ్ సబ్సిరోసన్ ఫైబ్రేట్ తోపాటు వివిధ పరిమాణాల్లో ఇంట్రామ్యూరల్ ఫైబ్రాయిడ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. గర్భాశయ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని అత్యంత చాకచక్యంగా ఆపరేషన్ చేసి విజయవంతంగా ఫైబ్రేడ్లను తొలగించడం జరిగిందన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలతో అత్యంత సురక్షిత మార్గాలతో ఆపరేషన్ నిర్వహించి మహిళ ప్రాణాన్ని కాపాడినట్లు తెలిపారు. అత్యంత క్లిష్టమైన వైద్య సమస్యలను సైతం విజయవంతంగా చేస్తున్న మలక్పేట యశోద ఆసుపత్రికి బాధిత మహిళా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అవినీతి రహిత ఇందూరుగా తీర్చిదిద్దుతాం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ ఫిబ్రవరి07:( విజన్ ఆంధ్ర) అవినీతి రహిత ఇందూరుగా నిజామాబాదును తీర్చిదిద్దుతామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శనివారం ఇందూరు నగరం 50వ డివిజన్ శివాజీ నగర్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి జగదీష్ కులకర్ణి కి మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కదానిని కూడా అమలు చేయని చేతగాని, అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలను ఎదుర్కొనే నైతిక హక్కు లేదన్నారు.

మన ఇందూర్ -- మన మేయర్ అని భారతీయ జనతా పార్టీ నినాదం వినిపిస్తేనే ఇతర పార్టీలకు గుబులు పుడుతోందని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక వర్గానికి భయపడి "ఇందూరు" అనే పేరు కూడా పలకలేని పరిస్థితిలో ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్, మైనార్టీ పార్టీలు, ఎంఐఎం మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో పెద్ద పెద్ద మాటలు చెప్పినప్పటికీ, ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందించలేని చేతకాని మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా పాలనపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో అభివృద్ధి లేకుండా అవినీతి కమీషన్లు, కాంట్రాక్టర్లకే ప్రాధాన్యం ఇచ్చారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిందూ దేవతలను అవమాన పరుస్తున్న పార్టీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను భారతీయ జనతా పార్టీ ఒక ఛాలెంజ్‌గా స్వీకరించి, మెజార్టీ స్థానాల్లో గెలిచి మేయర్ పీఠాన్ని తప్పకుండా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కిట్టు పాటిల్, బాలకృష్ణ, దీపక్ అల్లాడి రాజు తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు 50వ డివిజన్‌కు చెందిన పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

## ముఖ్యమంత్రి, మంత్రుల మీద మాట్లాడం నీ స్థాయి కాదు. కుర్మిల శ్రీనివాస్

భూపాలపల్లి జిల్లా 07 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థి కురుమల శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ.. 19వ వార్డులో డిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాల హరీష్ రెడ్డి మొదట నీది ఏ పార్టీ అనే విషయం తెల్సుకో ఒకసారి జాగృతి పార్టీ అంటారు మరి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ ఎలా చేస్తారో చెప్పాలి.

ముఖ్యమంత్రి మంత్రుల గురించి నీ స్థాయికి మించి మాడ హరీష్ రెడ్డి మాట్లాడడం సరికాదు. నాపై కొన్ని ఆరోపణలు చేసినారు అవి అవాస్తవం ఒకవేళ నేను డబుల్ బెడ్ రూమ్లో అమ్ముకుంటే సాక్ష్యాలతో నిరూపించాలి సాక్షాలతో నిరూపిస్తే ఈ 19 వ వార్డు కౌన్సిలర్ పోటీ నుంచి తప్పుకుంటాను. లేదా మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకున్నారు ఆ వివరాలు నా దగ్గర ఉన్నాయి నేను నిరూపిస్తే మీరు పోటీ నుంచి తప్పుకుంటాడా అని సవాల్ విసిరారు. లేదా నీవు నమ్ముకున్న దుర్గామాత అమ్మవారిని దగ్గరికి తడిబట్ట తానాలతో వచ్చి ప్రమాణం చేస్తావా చెప్పాలి. లేదా నేను నిరూపిస్తాను మీరు పోటీ నుంచి తప్పుకుంటారా అని సవాల్ విసురుతున్న నీవు స్వీకరిస్తావా చెప్పాలి.

అని మాట్లాడారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి ఓటర్లను ఓట్లు తమ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రేపు 8 తారీకు ముఖ్యమంత్రి ఘనపూర్ చిలుకూరు గ్రామ లోని 1000 కోటర్స్ ముందుగల స్థలంలో బారి బహిరంగ సభ ఉంది కావున ప్రజలందరూ తప్పకుండా ఆ సభకు హాజరు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అయితే ప్రకాష్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# టిజివో సంఘం డైరీ ని ఆవిష్కరించిన రవాణా శాఖ కమీషనర్ కె. ఇలశీబర్తి ఐఏఎస్, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర ) : అధికారులకు, ఉద్యోగులకు మాత్రమే గాక ప్రతి ఒక్కరికి దైనందిని ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణా యాదవ్ అన్నారు. శనివారం ఆయన 2026 టిజివో హైదరాబాద్ జిల్లా దైనందిని రవాణా శాఖ కమీషనర్ కె. ఇలశీబర్తి ఐఏఎస్ కి, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, శివలింగయ్య, చంద్రశేఖర్ గౌడ్ లకు బహూకరించారు. ఈ సందర్భంగా కృష్ణా యాదవ్ మాట్లాడుతూ.. నియమ నిబంధనలు, సాధారణ సెలవులు, వేతన వివరాల తో పాటు వ్యక్తిగత సమాచారాన్ని కూడా దైనందిని లో నిక్షిప్తం చేయడం ఓ హార్డ్ కాపీ లా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ హైదరాబాద్ జిల్లా శాఖ మహిళా అధ్యక్షురాలు మరియు వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.



# వికారాబాద్‌లో సీఎం బహిరంగ సభ

వికారాబాద్, ఫిబ్రవరి 8 (విజన్ ఆంధ్ర) : జిల్లా పరిగి మండలం నారాయణపూర్ లో " ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు. వికారాబాద్ జిల్లా పరిగిలో " ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.

గత ప్రభుత్వం చేసిన అప్పులను.. తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం . రాష్ట్రంలో పదేళ్ళ కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్ల మోదీ అధికారంలో ఉన్నా రాష్ట్రానికి చేసిందేం లేదు. మోదీని చూసి ఓట్లు వేయాలని బీజేపీ నాయకులు అంటున్నారు. ఎవరైనా పెళ్లి పెద్దను చూసి పిల్లనిస్తారా, మోదీని చూసి ఓటేస్తే గల్లీలో ఉండే బోడిగాడు పనిచేయకపోతే ఢిల్లీకి వెళ్లి అడగాలా?

బీజేపీ కార్యకర్తలు వాళ్ల బీ ఫామ్ బీఆరెస్ ఆఫీసులో తెచ్చుకుంటున్నారట బీజేపీ, బీఆరెస్ వి చీకటి ఒప్పందాలు. నిజంగా మీరు సమస్యలు పరిష్కరించి ఉంటే ప్రజలు మీకే ఓటేసే వారు

ఆనాడు నిజంగా కేసీఆర్, మోదీ నిధులు ఇచ్చి ఉంటే వాళ్లకు ఇవాళ ఇల్లు ఇల్లు తిరిగి ఓట్లు అడగాల్సిన పరిస్థితి ఎందుకు?

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు చేస్తే..

రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు ఇచ్చేది లేదని కేసీఆర్ పడావు పెట్టారు .చేవెళ్ల దగ్గర ఉన్న ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు శిలాఫలకం ఇందుకు సజీవ సాక్ష్యం - రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీలు గోదావరి జలాలు అందిస్తే వేల ఎకరాలకు సాగు నీరు అందేది. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసమే పార్టీ మారామని ఆనాడు సబితా ఇంద్రారెడ్డి చెప్పింద్రు మరి చేవెళ్ల ప్రాజెక్టు పూర్తికి అనుమతులు ఎందుకు తీసుకురాలేదు మీరు చేసిన ద్రోహానికి ప్రజలను కలిసే అర్హత మీకు ఉందా?

రోజమ్మ రొయ్యల పులుసు తిని రాయలసీమను రత్నాల సీమ చేస్తానన్నాడు కేసీఆర్ ... కానీ రంగారెడ్డికి గోదావరి జలాలు ఇస్తానని చెప్పలేదు. లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్ కు సంబంధించి భూసేకరణ త్వరలోనే పూర్తిచేస్తాం.. ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు రూపొందిస్తాం

కేసీఆర్ నిర్లక్ష్యానికి రంగారెడ్డి జిల్లా బలైంది .లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లల్లో కూలేశ్వరం అయింది..

కాళేశ్వరంతో వాళ్ల కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకున్నారు...

వాళ్లు వ్యాపారాలు పెట్టుకున్నారు తప్ప రంగారెడ్డి ప్రజలకు, తెలంగాణ ప్రజలకు చేసిందేం లేదు . గోదావరి జలాలు తెచ్చి తాండూరు, పరిగి,వికారాబాద్ సస్యశ్యామలం చేసే బాధ్యత మాది

కేసీఆర్ దళితులను మోసం చేస్తే.. మేం దళితులకు స్పీకర్ గా, మంత్రులుగా అవకాశం కల్పించాం . అందుకే అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ ముఖం చాటేశారు. తాండూరుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాగ్నా నుంచి తాగునీరు అందిస్తాం . మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజక వర్గాలకు కృష్ణా జలాలు తరలించి 1 లక్ష 50 వేల ఎకరాలకు నీరు అందిస్తాం . పదేళ్ల అధికారంలో ఉన్నవాళ్లు అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ రోడ్డు పూర్తి చేయలేదు

రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోయారు.. ఈ పాపం కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిది కాదా ..కోర్టు కేసులను పరిష్కరించి అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ రోడ్డు పనులను వేగవంతం చేశాం . తాండూర్ రోడ్డును కూడా పూర్తి చేసే బాధ్యత మాది . త్వరలో రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు రాబోతున్నాయి . వికారాబాద్ ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారబోతోంది. రెండేళ్లలో పేదలకు రేషన్ కార్డులు అందించాం, సన్నబియ్యం అందించాం. రైతు రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూసాం . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం . ఎదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం . 70 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం

కేసీఆర్, కల్వకుంట్ల కిషన్ రావ్ రాసిపెట్టుకోండి . రాబోయే ఎనిమిదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది . శుక్రాచార్యుడు ఫామ్ హౌస్ నుంచి ఊర్ల మీదకు మారీచుడు, సుబాహును పంపించాడు

వాళ్లు మేం చేసే అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే పెద్ద రాద్ధాంతం చేస్తున్నారు. ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారు. కేసీఆర్ చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తున్నానని నన్ను హరీష్, కెటీఆర్ విమర్శిస్తున్నారు .కేసీఆర్ దొంగ పాస్ పోర్టుల చరిత్ర నేను చెరిపేస్తే చెరిగేదా..కేసీఆర్ పై దొంగనోట్ల కేసు నమోదు అయిందని మీ పక్కనున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పాడు. మీ దొంగనోట్ల చరిత్ర నేను చెరిపేస్తే చెరిగేదా దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ దొంగహామీల చరిత్ర నేను చెరిపితే పోతుందా ..మీ చరిత్రను ఎవ్వరూ చెరిపేయలేరు. తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం పాపాల భైరవుడి చరిత్ర చెరిగిపోదు. ఆ చరిత్ర






ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆదివారం,ఫిబ్రవరి 8 - 2025

స్వతంత్రుల వైపు ..

# ఓటర్ల చూపు..!




-ప్రధాన పార్టీల తీరుపై అసహనం- ప్రచారం సరే మేనిఫెస్టో ఎక్కడంటున్న జనం

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు - నిరుద్యోగంపై ప్రశ్నిస్తున్న యువత - పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై సీరియస్

2లో

మునిసిపల్ ఎన్నికలను ..

## పారదర్శకంగా నిర్వహించాలి..!



-వరంగల్ కలెక్టర్ సత్యశారద

- ఎన్నికల సామగ్రి పరిశీలన

3లో

మునిసిపల్ ఎన్నికలకు

## పకడ్బందీ ఏర్పాట్లు

వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్




2లో

# స్వతంత్రుల వైపు ఓటర్ల చూపు..

ప్రధాన పార్టీల తీరుపై ప్రజల అసహనం

ప్రచారం సరే.. మేనిఫెస్టో ఎక్కడంటూ జనం ప్రశ్న

పట్టణాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే

అయినా గెలిపించాలంటూ గల్లీల్లో ప్రచారం

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.. నిరుద్యోగంపై ప్రశ్నిస్తున్న యువత

పదేళ్ల బీఆర్ఎస్ పాలనపైనా ఆగ్రహం

ఎవరు గెలిచినా అభివృద్ధిపై దృష్టి సారించాలంటూ సూచన

**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర):** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది.. ప్రచారం హోరెత్తు తోంది.. కానీ అసలు సిసలైన ప్రజా మేనిఫెస్టో మాత్రం ఎక్కడా కనిపిం చడం లేదు. ఓట్ల కోసం గల్లీగల్లీ తిరు గుతున్న ప్రధాన పార్టీల నేతలకు సామాన్య జనం నుంచి ప్రచారం సరే.. మేనిఫెస్టో ఏది? అనే ప్రశ్న ఎదురవు తోంది. స్పష్టమైన హామీలు లేకుండా, అడ్రస్ లేని మాటలతో ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. 2023 సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలుపై క్షేత్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. రైతు సమస్యలు, నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీ వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం వేగం పెంచకపోవడం అధికార పార్టీకి మైనస్ గా మారుతోంది. మరోవైపు, పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

## ఎవరి వ్యూహం వారిదే..

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అనేక చోట్ల చుక్కెదురైంది. ప్రజల వ్యతిరేకత ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది. ఇదే ధోరణి మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్ అయితే కాంగ్రెస్ మనుగడ ప్రశ్నార్థ కంగా మారుతుందని రాజకీయ విశ్లేష కులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవా లని బీఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా, కేంద్రంలో అధికారం ఉన్నప్పటికీ తెలంగాణ గడ్డపై బీజేపీ తన ఉనికిని కాపాడుకోవడానికి పోరాడాల్సిన దుస్థితి నెలకొంది

## ఎక్కడి సమస్యలు అక్కడే..

ప్రధాన పార్టీలు మేనిఫెస్టో విడుదల చేయకుండా కేవలం రికార్డింగ్లు, హోర్డింగ్లకే పరిమితం కావడంపై పట్టణ ఓటర్లు మండిపడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బైపాస్ రోడ్ల నిర్మాణం, తాగునీటి ఎద్దడి, మున్సిపల్ పార్కుల అభివృద్ధి వంటి సమస్యలు దశాబ్దాలుగా అలాగే ఉన్నాయి. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు అందించడంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

## స్వతంత్ర అభ్యర్థులపై ఆసక్తి



ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల వైఖరితో విసిగిపోయిన ఓటర్లు ఈసారి ఇండిపెండెంట్ అభ్యర్థుల వైపు మొగ్గు చూపుతున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తెలుస్తోంది. రాజకీయ పార్టీల గుర్తుల కంటే, స్థానికంగా అందుబాటులో ఉండి సమస్యల కోసం పోరాడే వ్యక్తులకు పట్టం కట్టాలని ఓటర్లు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోం ది. స్వతంత్ర అభ్యర్థులు తమ వ్యక్తిగత ఇమేజ్తో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## ఓటర్లు ఎటువైపో?

స్పష్టమైన మేనిఫెస్టో లేకుండా, మాయ మాటలతో వస్తున్న ప్రధాన పార్టీలను ఓడించి.. మార్పు కోరుకుంటున్న స్వతంత్రులను గెలిపించేందుకు ఉమ్మడి జిల్లాల ఓటర్లు ఒక వేదికగా ఏర్పడుతున్నారు. ఫలితాలు వెలువడే వరకు ఈ ఉత్కంఠ కొనసాగనుంది. ఈ ఎన్నికల తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయడం ఖాయమని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది.

# మునిసిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

వరంగల్ పోలీస్ కమిషనర్

సన్ ప్రీత్ సింగ్

కమిషనరేట్లో అధికారులతో సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి07( విజన్ ఆంధ్ర) :** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దా మని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమి షనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్న పేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికా రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహిం చేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధి కారుల వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున




చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమి షనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయబ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాల ని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# విదేశీ ప్రతినిధులకు కాకతీయుల సాంస్కృతిక వారసత్వ పరిచయం



**వరంగల్ ఖిలా ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర):** మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న "కెపాసిటీ డెవలప్మెంట్ కోర్స్ ఆన్ ఫారెన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్" శిక్షణ కార్యక్రమంలో భాగంగా, 15 దేశాల నుంచి వచ్చిన విదేశీ ప్రతినిధులు కాకతీయుల సాంస్కృతిక వారసత్వాన్ని సందర్శించారు.ఫారం డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ అంశంపై రెండు వారాల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో పాల్గొంటున్న ప్రతినిధులకు భారతదేశ సాంస్కృతి, సంప్రదాయాలు, కల్చర్ హెరిటేజ్ను పరిచయం చేసే ఉద్దేశ్యంతో శిక్షణలో భాగంగా కాకతీయుల కాలానికి చెందిన ప్రముఖ కట్టడాలను సందర్శింపజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం, కాకతీయుల రాజధానిగా ప్రసిద్ధి చెందిన వరంగల్ కోట -- నార్త్ గేట్, కుసుమ మహల్, శృంగార బావి, అలాగే చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలను సందర్శించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ విదేశీ ప్రతినిధులకు కాకతీయుల చరిత్ర, వారి ఆధునిక శిల్పకళా సాంకేతికత, పరిపాలనా వ్యవస్థ, సంస్కృతి, సంప్రదాయాల గురించి సమగ్రంగా వివరించారు. కాకతీయుల కట్టడాలలోని శిల్పసౌందర్యం, నీటి నిర్వహణ విధానాలు, నిర్మాణ నైపుణ్యాలను వివరించి ప్రతినిధులను ఆకట్టుకున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా భారతదేశ ఆర్థిక అభివృద్ధి, విదేశీ వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలతో పాటు భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా అవగాహన చేయడం జరుగుతోంది.ఈ అధ్యయన పర్యటనలో లెబనాన్, టర్కీ, ఉజ్బెకిస్తాన్, జింబాబ్వే, ఈజిప్ట్, మొరాకో, ఎథియోపియా, టాంజానియా, లైబీరియా, మాలి, బోట్స్వానా, మారిషస్, గ్వాటెమాల తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## కలెక్టర్ సత్యశారద
## ఎన్నికల సామగ్రి పరిశీలన





**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

అలాగే ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల శిక్షణలో ఇచ్చిన సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, ఆర్డీఓ కార్యాలయ డిఎఓ ఫణి కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట లో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి

-కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పై నాయకులను నిలదీయండి

-కాంగ్రెస్ వాళ్ళ గారడి మాటలను నమ్మి ఓటేయద్దు

-మాయమాటలు నమ్మి ఒకసారి మోసపోయాం మరోసారి మోసపోకండి

-కారు గుర్తుకు ఓటు వేసి వర్ధన్నపేట పట్టణ అభివృద్ధికి సహకరించండి

వర్ధన్నపేట లో 2, వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు జ్యోతి -నవీన్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో మాజీ ఏయంసి డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట పట్టణంలో అభివృద్ధి పరుగులెత్తాలంటే బిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఏయంసి డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని 2 వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి దేవుడు లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నామని, మరోసారి వాళ్ళ గారడి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. గారడీ మాటలు, మోసం చేయడంలో అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ముందుంటారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. బాగా అభివృద్ధి చేస్తే పొన్నం ఇంటింటికి తిరిగి ఓట్లు ఎందుకు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అభివృద్ధి జరిగితే ప్రజలే ఓట్లే వేస్తారు కదా అని అన్నారు. మంత్రి పొంగులేటి కు మాటలు తప్ప పనులు చేయడం చేతకాదు అన్నారు. ఎదుటివాళ్లను బురిడీ కొట్టించి ప్రయోజనం పొందడమే ఆయన లక్ష్యం అని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాటతప్పిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నెలకు రూ.2500లు, తులం బంగారం ,స్కూటీల గురించి అడిగి నిలదీయాలని అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను కొట్టే దెబ్బకు 6 గ్యారంటీలు మొత్తం అమలు కావాలన్నారు. ఎమ్మెల్యే చెప్పే అబద్ధాల కోరు మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి వర్ధన్నపేట అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు,పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల రైతు బంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దర్శోజు దేవేందర్ , సూర అశోక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌కు కొంకపాక విద్యార్థి ఎంపిక



**పర్వతగిరి,ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర ) :** ఈ నెల 9 నుండి 13 వరకు కేరళ రాష్ట్రంలో భారత ప్రభుత్వం చే నిర్వహింపబడే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ లో పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన కుమారి మహమ్మద్ ఆసిఫా ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఎంపిక కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 30 మంది సభ్యులు మాత్రమే ఎంపిక కావడం జరిగింది. ఇరు రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల పరిశీలన మరియు అవగాహన కొరకు భారత ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమంలో కేవలం 15 సంవత్సరాల వయస్సు గల తమ కుమార్తె ఎంపిక కావడం పట్ల ఆసిఫా తల్లి దండ్రులు శ్రీమతి మహమ్మద్ ఫరీదా బేగం మరియు మహమ్మద్ మొయినుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు . ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమంలో తమ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కుమారి మహమ్మద్ ఆసిఫా ఎంపిక కావడం పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంకపాక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు పర్వతగిరి మండల విద్యాధికారి శ్రీ అల్లం దాసు బిక్షపతి గారు మరియు ఉపాధ్యాయ బృందంఆసిఫాను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సంప్రదాయాల పరిశీలన మరియు అవగాహన కొరకు ఆసిఫా తల్లి శ్రీమతి ఫరీదా బేగం గారు కూడా ఎంపిక కావడం ఒక విశేషం. వీరిద్దరి ఎంపిక తమ గ్రామానికి కాక మండలానికి గొప్పతనాన్ని తీసుకువచ్చిందని గ్రామ సర్పంచ్ శ్రీమతి రాయబారపు రమాదేవి గారు తెలిపారు. మరియు వీరిద్దరూ కూడా ఈరోజు బయలుదేరి కేరళ రాష్ట్రానికి వెళుతున్నారు.

# వర్ధన్నపేటలో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్

**వరంగల్ /వర్ధన్నపేట ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా కేంద్రంలోని వర్ధన్నపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో ఏసిపి అంబటి నర్సయ్య నేతృత్వంలో శనివారం పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా సాగిన ఈ కవాతులో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## వర్ధన్నపేట లో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి

### వర్ధన్నపేట లో 2, వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు జ్యోతి -నవీన్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో మాజీ ఏయంసి డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట పట్టణంలో అభివృద్ధి పరుగులెత్తాలంటే టిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఏయంసి డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని 2 వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి దేవుడు లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నామని, మరోసారి వాళ్ళ గారడి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. గారడీ మాటలు, మోసం చేయడంలో అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ముందుంటారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మొండిచూయి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. బాగా అభివృద్ధి చేస్తే పొన్నం ఇంటింటికి తిరిగి ఓట్లు ఎందుకు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అభివృద్ధి జరిగితే ప్రజలే ఓట్లే వేస్తారు కదా అని అన్నారు. మంత్రి పొంగులేటి కు మాటలు తప్ప పనులు చేయడం చేతకాదు అన్నారు. ఎదుటివాళ్లను బురిడీ కొట్టించి ప్రయోజనం పొందడమే ఆయన లక్ష్యం అని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాటతప్పిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నెలకు రూ.2500లు, తులం బంగారం ,స్కూటీల గురించి అడిగి నిలదీయాలని అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను కొట్టే దెబ్బకు 6 గ్యారంటీలు మొత్తం అమలు కావాలన్నారు. ఎమ్మెల్యే చెప్పే అబద్ధాల కోరు మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి వర్ధన్నపేట అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు,పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల రైతు బంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దర్శోజు దేవేందర్ , సూర అశోక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గెలిపించే బాధ్యత మీది - అభివృద్ధి చేయించే బాధ్యత నాది..





**వర్ధన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..**

**మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాం...**

**ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సొంత నిధులుతో నిర్మాణం చేపిస్తా...**

**వర్ధన్నపేట పట్టణ అభివృద్ధికి అదనంగా రూ.10 కోట్లు మంజూరు చేస్తా ఎమ్మెల్యే నాగరాజు ...**

**12 వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ ప్రజలను కోరిన**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**




**వర్ధన్నపేట ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు సంబంధించి 4,5,6 ఐజ తండా దుర్గమ్మ , 1,2,3,9,10 సంబంధించి అంబేద్కర్ సెంటర్ నందు, 7,8,11,12 సంబంధించి ఫిరంగిగడ్డలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రోడ్డు షో, కార్నర్ మీటింగ్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ ఎ సమాచార, గృహ నిర్మాణల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లా ఇన్చార్జి మంత్రిగా వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి కోసం అదనంగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించే బాధ్యత నేనే తీసుకుంటానని తెలపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నా సొంత డబ్బులతో ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది.

ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ గారి నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఇప్పటికే మున్సిపాలిటీలలో సీసీ రోడ్లు డ్రైన్లు వేసుకున్నాం..మౌలిక సదుపాయాలు కల్పించుకున్నాము.

అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పుర పోరులో గెలిపించి స్థానిక సమస్యలను పరిష్కారించుకుందామని తెలపడం జరిగింది. అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో ఇంకా మూడు విడతాలు అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.

ప్రజలందరూ ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలిచి హస్తం గుర్తు మీద ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి, వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...

వర్ధన్నపేట మున్సిపాలిటీని రంగాలుగా అభివృద్ధి చేయడమే నా ప్రధాన రక్షమని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, హాసన్పర్తి కేంద్రాలలో గెస్ట్ హౌస్లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇళ్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చానని, సొంత భవనాలు నిర్మించుకోవడం లేదా భూములు కబ్జా చేయడం తన అలవాటు కాదని స్పష్టం చేశారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం మొత్తం 294 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోనే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ జైల్, మునిఫ్ కోర్టు, మినీ స్టేడియం వంటి కీలక నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, న్యాయ సదుపాయాలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు.

అదేవిధంగా, మరో 35 కోట్ల రూపాయల నిధులతో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తండాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల మధ్య ఎలాంటి తేడా లేకుండా సమానంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా 100% కృషి చేయాలని మంత్రి గారిని వారు వెంటనే స్పందించి మూడు నుంచి నాలుగు నెలల్లో గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. తండాల్లోని యువత కోసం మినీ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టామని, యువతకు క్రీడా అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలను హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి ఎ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, తో 12వార్డుల అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ హామీలపై ప్రజలు ఆలోచించాలి

### - మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

### వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట నియోజకవర్గ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 5వ వార్డు సభ్యురాలు సపావత్ మంగి వెంకన్న కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దుబ్బ తండా, గుబ్బెడి తండా గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో ఇంటింటికి ప్రచారం చేస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్, మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ నాగూర్ల వెంకన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది" అని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను ఆయన గట్టిగా నిలదీశారు. రైతుబంధు, తులం బంగారం, వృద్ధులకు ?4,000 పెన్షన్, వడ్లకు ?500 బోనస్, మహిళలకు ?2,500, బతుకమ్మ చీరలు వంటి హామీలు ఏవీ అమలుకాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పేర్కొంటూ, రైతుబంధు, సన్న వడ్లకు బోనస్, ఫీజు రీయింబర్స్‌మెంట్, షాదీ ముబారక్, పెన్షన్లు వంటి అనేక బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని అన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర అన్యాయం చేస్తోందని విమర్శించారు.

ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చే కాంగ్రెస్ బీజేపీ నాయకులను వారి హామీలపై ప్రజలు గట్టిగా ప్రశ్నించాలని, మాయమాటలు నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

మన తెలంగాణను కాపాడుకోవాలంటే, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నిలబెట్టాలంటే, వర్ధన్నపేట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి" అని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట పట్టణ ఎన్నిక ఇంచార్జ్ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్, మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ నాగూర్ల వెంకన్న మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్





**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర) :**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.


కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం..**

వరంగల్ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర) : సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని ప్రకటనలో పేర్కొన్నారు.



## మల వ్యర్థాలు బహిరంగం గా డంప్ చేస్తే క్రిమినల్ కేసులు

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ టౌన్.ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర):** మల వ్యర్థాలు బహిరంగం గా డంప్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాల అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఆస్కి ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ ల వారిగా చెత్త తరలింపు వాహనాల మరమత్తుల సమాచారాన్ని అడిగి తెలుసుకొని స్వచ్ఛ ఆటో లు రోబో వాహనాల రిపేర్ల ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. నిరంతరం వాహనాల రిపేర్లకు గురవుతున్నాయని అందుకు గల ప్రధాన కారణాలను అధికారులు విశ్లేషించాలన్నారు. ఐసిసిసి లో చెత్త తరలింపు వాహనాల సంబంధ అప్ ను ఎప్పటికపుడు అప్డేట్ చేయాలని (నవీకరించాలని),ఇంజనీరింగ్, శానిటేషన్ ఉన్నతాధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్ లతో ప్రతి సోమవారం సమావేశం ఏర్పాటు చేసుకొని వాహన మరమ్మత్తుల పై చర్చించి వేగం గా మరమత్తులు పూర్తి చేయాలని, పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో చెత్త ను వేసే, తీసుకెళ్లే వాహనాల నిరీక్షణ (వెయిటింగ్) సమయం తగ్గించేలా చూడాలని,అక్రమం గా మల వ్యర్థాలను బయట డంప్ చేసే సెప్టిక్ ట్యాంక్ వాహన యజమానుల లపై చట్టప్రకారం క్రిమినల్ కేసు లు నమోదు చేసేలా చూడాలని, ముఖ్యం గా సెలవు రోజుల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించి రెడ్ హ్యాండ్ గా పట్టుకొని క్రిమినల్ కేసు లు నమోదు చేసేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఆస్కీ తరపున ఫిబ్రవరి నుండి మార్చి వరకు స్లడ్జింగ్,డీ స్లడ్జింగ్ ప్రక్రియ పై ఆస్కి వాలంటీర్ లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇందుకోసం అధికారులు సమన్వయం తో పనిచేయాలని, నగరం లోని వివిధ కాలనీ అసోసియేషన్ లు పాఠశాలలు విద్య సంస్థల లలో అవగాహన కలిగిస్తారని, ప్రతి రోజు ఎఫ్ ఎస్ టి పి కి కనీసం 70 - 80 ట్యాంకర్ల మల వ్యర్థాలు చేరుకోవాలని,ఎఫ్ ఎస్ టి పి లో మల వ్యర్థాలు డంప్ అయ్యాక మాత్రమే సెప్టిక్ ట్యాంకర్ యాజమాన్యాలకు చెల్లింపులు జరిగేలా చూడడం ద్వారా అక్రమ మల వ్యర్థాల డంపింగ్ నివారించబడుతుందని, ఇందుకోసం శానిటేషన్ అధికారులు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు మహేందర్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ సంతోష్ కుమార్ ఆస్కి ప్రతినిధి రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.